# భవిష్యత్తులో దివ్యాంగులకు మరింత చేయూతనిస్తాం




తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | బుధవారం 25 డిసెంబర్ 2024 | పేజీలు-14


ముగిసిన అల్లు అర్జున్ విచారణ..

ఇవాళ అడ్వొకేట్ అశోక్ రెడ్డితో కలిసి అల్లు అర్జున్ విచారణకు హాజరయ్యారు.

స్టేషన్ లో పోలీసులు అల్లు అర్జున్ స్టేట్‌మెంట్ ను రికార్డు

కొన్ని ప్రశ్నలకు అల్లు అర్జున్ మౌనంగానే ఉండిపోయారు..

విచారణ సమయంలో అల్లు అర్జున్‌కి పోలీసులు తొక్కిసలాట వీడియో చూపించినట్టు తెలుస్తోంది

అవసరమైతే మరోసారి విచారణకు రావాలని పోలీసులు వెల్లడి



# మూడున్నర గంటలు.. 20 ప్రశ్నలు



సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో హైదరాబాద్ లోని చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో సినీ నటుడు అల్లు అర్జున్ విచారణ పూర్తయింది.. పోలీసులు అల్లు అర్జున్ ను మూడున్నర గంటల పాటు విచారణ జరిపారు.. ఇవాళ అడ్వొకేట్ అశోక్ రెడ్డితో కలిసి అల్లు అర్జున్ విచారణకు హాజరయ్యారు.. అనంతరం స్టేషన్ లో పోలీసులు అల్లు అర్జున్ స్టేట్‌మెంట్ ను రికార్డు చేశారు.. స్టేట్మెంట్ రికార్డు తర్వాత అల్లు అర్జున్ పోలీస్ స్టేషన్ నుంచి ఇంటికి వెళ్లిపోయారు.. దాదాపు 20 ప్రశ్నలకు పోలీసులు సమాధానాలు అడిగారు.. కొన్ని ప్రశ్నలకు అల్లు అర్జున్ మౌనంగానే ఉండిపోయారు.. విచారణ సమయంలో అల్లు అర్జున్‌కి పోలీసులు తొక్కిసలాట వీడియో చూపించినట్టు తెలుస్తోంది.. 4వతేదీన సంధ్య థియేటర్ దగ్గర తొక్కిసలాటతోపాటు.. శనివారం ప్రెస్‌మీట్‌లో బన్నీ మాట్లాడిన అంశాలపైనా ప్రశ్నలు సంధించారు.. పలు ప్రశ్నలకు అల్లు అర్జున్ సమాధానం ఇచ్చారు.. కొన్ని ప్రశ్నలకు మాత్రం అల్లు అర్జున్ మౌనంగా ఉండిపోయినట్లు సమాచారం.. అల్లు అర్జున్ విచారణ అనంతరం.. అవసరమైతే మరోసారి విచారణకు రావాలని పోలీసులు వెల్లడించారు.. దీనిపై అల్లు అర్జున్ మాట్లాడుతూ.. పోలీస్ విచారణకు సహకరిస్తానని తెలిపారు. కాగా, స్టేట్‌మెంట్ ను రికార్డు చేసిన పోలీసులు.. మరోసారి విచారణకు పిలుస్తారా లేదా అనేదానిపై క్లారిటీ రావాల్సి ఉంది.. డిసెంబర్ 4న అల్లు అర్జున్ పుష్ప2 ప్రిమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్‌కి వెళ్లినప్పుడు అక్కడ తోపులాట జరిగింది.. లోయర్ బాల్కనీలో గేట్ తీసినప్పుడు అక్కడ జరిగిన తోపులాటలో రేవతి చనిపోయింది.

## ఏడుపాయల అభివృద్ధికి ఎన్ని నిధులు మంజూరు చేస్తారో చెప్పండి

### నిజాం దక్కన్ షుగర్ ఫ్యాక్టరీ ఎప్పుడు ప్రారంభిస్తారు.....?

### సీఎంను ప్రశ్నించిన బిజెపి జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్




మెదక్ (ప్రజాజ్యోతి )

జిల్లా కేంద్రం మెదక్ పట్టణానికి వస్తున్నటు వంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారెం టీలు అమలు చేస్తామని అధికారంలోనికి వచ్చి ఎన్నో హామీలను ఇచ్చి మరిచిన విషయం గుర్తు చేస్తూ బిజెపి మెదక్ జిల్లా పక్షాన 6 ప్రశ్నలు వేస్తా ఉన్నాం వీటికి సమాధానం చెప్పాల్సినటువంటి అవసరం ఉంది గతంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రానికి అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ సందర్భంగా విచ్చేస్తున్నప్పుడు రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ కావచ్చు వరంగల్ కోచ్ ఫ్యాక్టరీ కావచ్చు ఆ సందర్భంగా టిఆర్ఎస్ కాంగ్రెస్ రెండు పార్టీల నాయకులు - మిగతా2లో

## దేశ ప్రజల గుండెల్లో గాయమైంది

హైదరాబాద్



దేశ ప్రజల గుండెల్లో గాయమైందని.. తమకు దైవ సమానమైన అంబేద్కర్ గురించి అమిత్ షా చులకనగా మాట్లాడారని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌పై పార్లమెంట్‌లో కేంద్రమంత్రి అమిత్ షా వ్యాఖ్యలను నిరసిస్తూ మంగళవారం నాడు ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి హైదరబాద్ కలెక్టరేట్ వరకు కాంగ్రెస్ నేతలు భారీ ర్యాలీ నిర్వహించారు. అమిత్ షా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ మాట్లాడుతూ... రాజ్యాంగంపై నమ్మకమున్న ప్రతి పౌరునికి అమిత్ షా మాటలు బాధ పెట్టాయన్నారు. అమిత్ షాను సపోర్ట్ చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వైఖరి కూడా ప్రజలకు అర్థమైందన్నారు. రాష్ట్రపతి తలుపు కూడా - మిగతా3లో

## దేశ ప్రజల గుండెల్లో గాయమైంది

-మొదటిపేజీ తరువాయి

తడతామన్నారు. అమిత్ షా మాట్లాడిన మాటలను వ్యతిరేకిస్తున్నామని టీపీసీసీ చీఫ్ అన్నారు. రాజ్యాంగాన్ని కించపరిచే లాగా అమిత్ షా మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని తీసేసి మనుస్మృతి అమలులోకి తేవాలని బీజేపీ ప్రయత్నం చేస్తోందన్నారు. కలెక్టర్ ద్వారా రాష్ట్రపతికి మెమొరాండం ఇచ్చామన్నారు. అమిత్ షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామని టీపీసీచీఫ్ మహేష్ గౌడ్ వెల్లడించారు.

**అంబేద్కర్‌పై ద్వేషం బయటపడింది: కొప్పుల రాజు**

ఆర్ఎస్ఎస్, బీజేపీకి అంబేద్కర్‌పై ఎంత ద్వేషం ఉందో బయటపడిందని ఏఐసీసీ నేత కొప్పుల రాజు అన్నారు. దేశ ప్రజలకు వచ్చిన అన్ని హక్కులు అంబేద్కర్ వల్లే వచ్చాయన్నారు. అమిత్ షా వ్యాఖ్యలను కాంగ్రెస్ ఖండిస్తోందన్నారు. అమిత్ షాను పదవి నుంచి బర్తరఫ్ చేయాలని కొప్పుల రాజు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు పాల్గొన్నారు.

**అమిత్‌షాపై చర్యలు తీసుకోవాలి: భట్టి**

మరోవైపు ఖమ్మం జిల్లాలోనూ అమిత్ షా వాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ నిరసన ర్యాలీ నిర్వహించింది. నిరసన ర్యాలీలో రాష్ట్ర మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. అంబేద్కర్ అవమానించిన, ఈ దేశ రాజ్యాంగాన్ని అవమానించిన కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అమిత్ షా వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నాయన్నారు. నిండు సభలో ఈ దేశ రాజ్యాంగాన్ని దేశానికి మార్గదర్శకులుగా నిలిచిన అంబేద్కర్‌ను అవమానించిన అమీషాపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రపంచంలో భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా వర్ధిల్లుతున్నదంటే అందుకు ఈ దేశ రాజ్యాంగమే ప్రధాన కారణమని చెప్పుకొచ్చారు. అంబేద్కర్ వంటి మహనీయులు.. ఈ దేశంలో ప్రతి ఒక్క పౌరుడు గర్వంగా తిరిగేలా స్వేచ్ఛగా జీవించేలా రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. కుల మతాలకతీతంగా ప్రాంతాలకు అతీతంగా నేడు దేశంలో ప్రతి ఒక్క పౌరుడు స్వేచ్ఛగా జీవిస్తున్నారని.. ఇందుకు మన రాజ్యాంగమే ప్రధాన కారణమని చెప్పారు. ఈ హక్కులను కాల రాయాలని ఈ రాజ్యాంగాన్ని ఉల్లంఘించాలని భారతీయ జనతా పార్టీ ఎన్నో కుట్రలు కుతంత్రాలు చేస్తోందని మండిపడ్డారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపైన దేశవ్యాప్తంగా ఉద్యమం కొనసాగుతోందన్నారు. ఈ దేశానికి హెూం మంత్రిగా ఉండి బాధ్యతారహితంగా వ్యాఖ్యలు చేసిన అమిత్‌షాపై వెంటనే చర్యలు తీసుకోవాలని భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు.

## కేసీఆర్, హరీశ్‌రావుకు ఊరట

మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావులకు హైకోర్టులో ఊరట లభించింది. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్‌లు కుంగిన ఘటనలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు ఇచ్చిన ఆదేశాలను హైకోర్టు సస్పెండ్ చేసింది. తదుపరి విచారణను జనవరి 7వ తేదీకి వాయిదా వేస్తూ కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులను ఆదేశించింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు ఇచ్చిన ఆర్డర్స్ సరిగా లేవని న్యాయమూర్తి జిల్లా కోర్టులో పిటిషన్ వేసిన రాజలింగమూర్తికి నోటీసులు జారీ చేసింది. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్ కుంగడంపై క్రిమినల్ రివిజన్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన భూపాలపల్లి కోర్టు కేసీఆర్, హరీశ్ రావుతో పాటు మరో ఆరుగురికి నోటీసులు జారీ చేసింది. నోటీసులపై కేసీఆర్, హరీశ్ రావులు హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌పై విచారించిన కోర్టు, భూపాలపల్లి జిల్లా సెషన్స్ కోర్టు ఇచ్చిన ఆదేశాలను సస్పెండ్ చేసింది. జిల్లా కోర్టు ఇచ్చిన ఆదేశాలు సరిగ్గా లేవని హైకోర్టు పేర్కొంది. తదుపరి విచరాణను జనవరి 7కు వాయిదా వేసింది.

**సవాల్ చేస్తూ పిటిషన్**

కాళేశ్వరం ప్రాజెక్టు భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ కుంగడానికి అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వమే కారణమని, ప్రజాధనం భారీగా దుర్వినియోగం అయినందువల్ల దీనిపై సమగ్రమైన విచారణ చేపట్టాలని సామాజిక కార్యకర్త నాగవెల్లి రాజలింగమూర్తి 2023 నవంబరు 7న భూపాలపల్లి ప్రధాన మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో ప్రైవేట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ తమ పరిధిలోకి రాదంటూ జనవరిలో మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు పిటిషన్ కొట్టివేయగా, దాన్ని సవాల్ చేస్తూ పిటిషనర్ అప్పుడే భూపాలపల్లి జిల్లా కోర్టును ఆశ్రయించారు. దీంతో జిల్లా కోర్టు కేసీఆర్, హరీశ్ రావులకు నోటీసులు జారీ చేసింది. ఆదేశాలు సస్పెండ్ : భూపాలపల్లి కోర్టు ఇచ్చిన నోటీసులను కొట్టివేయాలని హైకోర్టులో కేసీఆర్, హరీశ్ రావు క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. జిల్లా కోర్టుకు విచారణ అర్హతలేదని హైకోర్టులో వేసిన క్వాష్ పిటిషన్‌లో పేర్కొన్నారు. విచారణ చేపట్టిన జస్టిస్ కె.లక్ష్మణ్ జిల్లా కోర్టు ఆదేశాలను సస్పెండ్ చేశారు. తదుపరి విచారణను జనవరి 7కు వాయిదా వేసింది.

## అల్లు అర్జున్‌పై వేధింపులకు కారణం అదే.. డీకే అరుణ సంచలన కామెంట్స్

**హైదరాబాద్ :** ఐకానిక్ స్టార్ అల్లు అర్జున్ ఆయన కుటుంబాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేధించడం వెనుక అసలు మతలబు వేరే ఉందని.. అది త్వరలో తేలుతుందంటూ బీజేపీ ఎంపీ డీకే అరుణ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఏబీఎన్ – ఆంధ్రజ్యోతితో ఎంపీ మాట్లాడుతూ.. ఇలాంటి కక్ష సాధింపు దోరణిని తాను ఎప్పుడు చూడలేదన్నారు.

## ఏడుపాయల అభివృద్ధికి ఎన్ని నిధులు మంజూరు చేస్తారో చెప్పండి

-మొదటిపేజీ తరువాయి

నల్లబెలూన్ల తో నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేసినటువంటి మీరు అభివృద్ధి నిరోధకులు మీరు మెదక్ అభివృద్ధి గురించి ఎలాంటి నిధులను ఇస్తున్నారు ముందుగా చెప్పాలని డిమాండ్ చేశారు . చర్చి అభివృద్ధికి 29 కోట్ల నిధులను మేము స్వాగతిస్తా ఉన్నాం గతంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏడుపాయల వనదుర్గా మాత అభివృద్ధికి 100 కోట్లు జీవో ఎంఎస్ నెంబర్ 378 /2023 వ సంవత్సరము ద్వారా ఇచ్చినటువంటి జీవోను కంటిన్యూ చేస్తారా పున పరిశీలిస్తారా కొత్త జీవో తీసుకొస్తారా ఎన్ని నిధులు మంజూరు చేస్తారో చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.అదేవిధంగా ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి మెదక్ రామ్ దాస్ చౌరస్తాలో అదేవిధంగా నర్సాపూర్ బహిరంగ సభలో ఇచ్చినటువంటి నిజాం దక్కన్ షుగర్ ఫ్యాక్టరీని త్వరలో నే ప్రారంభంచేస్తామని చెప్పిన హామీ ఏమైందన్నారు.మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ లో కలుపుతామని చెప్పినటువంటి హామీలు నెరవేర్చిన తర్వాత మీరు మళ్ళీ కొత్త హామీలు ఇవ్వడానికి రావాల్సిందిగా కోరుతున్నాము. మెదక్ లో మూతపడిన పీజీ కళాశాల మహిళా కళాశాల ఎప్పుడు తెరుస్తారని అడుగుతున్నాం, అవుసుల పల్లి నుంచి రాజు పల్లి వరకు బైపాస్ రోడ్డు ఎప్పుడు ప్రారంభం చేస్తారని ప్రశ్నించారు.మెదక్ నుంచి సిద్దిపేటకు తరలించిన ఫారెస్ట్ కార్యాలయాలు ఎప్పుడు మెదక్ తీసుకొస్తారన్నారు.రామాయంపేట రెవెన్యూ డివిజన్ ఒక టేబుల్ నాలుగు కుర్చీలకే పరిమితమా ఫ్యాకల్టీ లేని డిగ్రీ కళాశాల రామాయంపేటలో ఉంది ఫ్యాకల్టీని ఎప్పుడు నియమిస్తారు.అదేవిధంగా హాస్పటల్ లో డాక్టర్లను ఎప్పుడు నియమిస్తారు. రామాయంపేట సబ్ కోర్టును ఎప్పుడు ప్రారంభిస్తారో తెలిపాల్సిన అవసరం ఉందన్నారు . రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్ర ప్రభుత్వానికి పంపుతున్నటువంటి ప్రతిపాదనలలో మెదక్ జిల్లాను ఎందుకు విస్మరించారని ప్రశ్నించారు . మెదక్ నుంచి బీదర్ మెదక్ నుంచి గజ్వేల్ హైవే ప్రతిపాదనలు మీరు పంపండి అదేవిధంగా మెదక్ నుంచి మిర్జాపల్లి రైల్వే స్టేషన్ పంపండి పంపితే కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే విధంగా మా ఎంపీ రఘునందన్ రావు కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేస్తూ ఇచ్చిన హామీలను ముందు నిలబెట్టుకొని నూతన అభివృద్ధి పనులను ప్రారంభించాలన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చేవరకు బిజెపి మెదక్ జిల్లా ప్రజల పక్షాన ఉండి పోరాటం చేస్తుందన్నారు. ఈ సమావేశంలో బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ తో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఎల్ఎన్ రెడ్డి , జిల్లా అధికార ప్రతినిధి నందా రెడ్డి, మోర్చా ల జిల్లా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్, సతీష్, బెండవీన , మండల అధ్యక్షులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే..

**మెట్ పల్లి ఆర్డీవో ఎన్.శ్రీనివాస్.**

**జగిత్యాల :** వయోవృద్ధులైన కన్న తల్లి,దండ్రుల పో షణ, సంరక్షణ బాధ్యత పిల్లలదే నని విస్మరిస్తే శిక్షార్హులేనని ,జైలు శిక్ష ,జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తప్పవని మెట్ పల్లి డివిజన్ ఆర్డీవో,వయోవృద్ధుల ట్రిబ్యునల్చైర్మన్ ఎన్.శ్రీనివాస్ హెచ్చరించారు. మంగళవారం ఆర్డీవో ఛాంబర్లో తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ రచించిన వయో వృద్ధుల సంరక్షణ చట్టం పుస్తకాన్ని, అసోసియేషన్ ముద్రించిన 2025 డైరీని ఆర్డీవో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ వయోవృద్ధుల పోషణ,సంరక్షణ చట్టం సెక్షన్ 2(బీ),సెక్షన్ 4(1),సెక్షన్ 24 కింద తల్లిదండ్రులను నిరాదరిస్తున్న కేసుల్లో ట్రిబ్యునల్ తీర్పులను పాటించని వారికి 6 నెలల పాటు జైలు శిక్షతో పాటు,జరిమానా విధిస్తామని హెచ్చరించారు.సీనియర్ సిటీజేన్స్ మెట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు వొజ్జల బుచ్చిరెడ్డి,కార్యదర్శి సౌడాల కమలాకర్,కోశాధికారి వెల్ముల ప్రభాకర్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఫశుగణన సర్వే కార్యక్రమం : శిరివెళ్ల

**మండల పశు వైద్యాధికారి దస్తగిరి.**

**సిరివెళ్ల :** సిరివెళ్ల మండల పరిధిలోని ఎర్రగుంట్ల, రాజనగరం, గుంపర్ మాదిన్నె, జీనేపల్లి, ఖాదర్బాదర, వెంకటేశ్వర పురం, సిరివెళ్ల గ్రామాలలో పశుగనణ కార్యక్రమం జరుగుతూ ఉందని పశువైద్యాధికారి దస్తగిరి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి పశువులను లెక్కించి రిజిస్టర్ చేయడం జరుగుతుందనీ అన్నారు . ఆవులను బర్రెలను, ఎద్దులు, కోళ్లు, లెక్కించడం జరుగుతుందన్నరు. ఈ యొక్క కార్యక్రమం2025 ఫిబ్రవరి నెల ఆఖరు వరకు సర్వే కార్యక్రమం నిర్వహిస్తామనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి, శ్రీకృష్ణ దేవరాయ రెడ్డి, రాజనగరం, తులసమ్మ ఎర్రగుంట్ల, విజయమ్మ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 31 న సినీ నటుడు డాక్టర్ కొంగరి జగ్గయ్య 88వ జయంతి వేడుకలు

**హైదరాబాద్ :** డిసెంబర్ ప్రముఖ సినీ నటుడు పద్మభూషణ్ కళావాచస్పతి డాక్టర్ కొంగరి జగ్గయ్య 88వ జయంతి సందర్భంగా శ్రీ మానస ఆర్ట్ థియేటర్స్, శ్రీ త్యాగరాయగానసభ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 31 మంగళవారం ఉదయం 10 గంటలకు చిక్కడ పల్లి త్యాగరాయ గణ సభ లో కవి సమ్మేళనం కొంగరి జగ్గయ్య స్మారక ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవం నిర్వహిస్తున్నట్లు మానస సంస్థ అధ్యక్షులు జి రామచంద్ర రావు, సంస్థ కార్యదర్శి రఘు శ్రీ లు తెలిపారు. ఈసందర్బంగా తిరుపతి వెంకట కవులు రచించిన శ్రీకృష్ణరాయబారం లోని పడక శీను ప్రదర్శన ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఎంపి మల్లు రవిని కలిసిన ఇండియన్ ప్రజా కాంగ్రెస్ డైవ్యాంగ్ జన్ విభాగం నేతలు

**హైదరాబాద్ :** ఇండియన్ ప్రజా కాంగ్రెస్ డైవ్యాంగ్ జన్ విభాగం, నాయకులు మంగళవారం కాంగ్రెస్ ఎంపి మల్లు రవిని ఆయన గృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు..ఈ సందర్బంగా వారు మల్లు రవిని శాలువా పుష్ప గుచ్చం తో సత్కరించారు. అనంతరం అంతర్జాతీయ విభిన్న ప్రతిభా వంతులందినోతవాలుపురస్కరించుకొని ఈ నెల 30 సోమవారం అబిడ్స్ లోని సూర్య లోక్ కాంప్లెక్స్ జరగబోయే కార్యక్రమానికి.ముఖ్య అతిథిగా ఆహ్వానుంచడంకరిగిందని ఐపిసి ఇండియన్ ప్రజా కాంగ్రెస్ జాతీయ అద్యక్షులు కే.బి.శ్రీదర్, డైవ్యాంగ్ జన్ విభాగం జాతీయ అద్యక్షులు,శివలెంక నాగ ఉదయ లక్ష్మి తెలిపారు.ఇందుకు మల్లు రవి సానుకూలంగా స్పందించి అంగీకరించినట్లు తెలిపారు.

## మౌలిక సదుపాయాల కల్పనలో ఎల్లప్పుడూ ముందుంటా....

**-బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి...**



**బాలానగర్, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి) :**

ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పనలో ఎల్లప్పుడూ ముందుంటారని బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధి వినాయక నగర్ లో స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులు పూర్తి కావస్తున్న తరుణంలో మంగళవారం జీహెచ్ఎంసీ సర్కిల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు డీఈ నిఖిల్ రెడ్డితో కలిసి జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి బాక్స్ ట్రైన్ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ బాలానగర్ డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తూ, ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో ముందు ఉంటానని అన్నారు. జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగదన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ సునీల్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ రాములు, కాంట్రాక్టర్ శివారెడ్డితో పాటు స్థానిక నాయకులు ఎర్రం చంద్రశేఖర్ గుప్తా, నర్రా దేవేందర్ రెడ్డి, మహ్మద్ సోఫీ తదితరులు పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ 2025 నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించిన

**- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 24(ప్రజా జ్యోతి )**

మానవ హక్కుల ప్రజా రక్షణ సేవ సమక్షంలో 2025 నూతన సంవత్సరం డైరీ ఆవిష్కరించిన అనంతరం కూన శ్రీశైలం గౌడ్ హెచ్ ఆర్ పి ఎస్ రాష్ట్ర నాయకులతో మాట్లాడుతూ ప్రజా రక్షణకు ఎల్లవేళలా కృషి చెయ్యాలని కోరడం జరిగింది...తదనంతరం మాజీ ఎమ్మెల్యే శ్రీ కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద పలు కాలనీల నాయకులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి తమ కాలనీలో నెలకొని ఉన్న సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. పలు వినతి పత్రాలు స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ వెంటనే స్పందించి వాటి పరిష్కారానికి ఆయా కాలనీ అభివృద్ధి కోసం సత్వర చర్యలు తీసుకుంటానని వారికి హామీ ఇచ్చినారు...ఈ కార్యక్రమంలో హెచ్ ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొంపల్లి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు ఉపేందర్, అడ్వైసర్ ఉప్పల రమేష్ గుప్త, మంజుల, పార్వతి, ఇమ్మడి రవి శంకర్, బాలస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## మనువాద ఆధిపత్య భావజాలాన్ని ఎదురించి పోరాడిన ధీరుడు పెరియార్

**-రాష్ట్ర కార్యదర్శి మట్టే ప్రసన్న కుమార్**

**బాలానగర్, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్ లో తెలంగాణ ప్రోగ్రెసివ్ యూత్ ఫెడరేషన్ (టీపీవైఎఫ్) అధ్వర్యంలో ఇ.వి రామస్వామి పెరియార్ 51వ వర్ధంతిని మంగళవారం ఘనంగా . నిర్వహించారు. ఈ నేపథ్యంలో సంఘం ముఖ్య సలహాదారులు జగన్ పూలమాల వేసి ఘనా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మట్టే ప్రసన్న కుమార్ మాట్లాడుతూ అప్పటి మనువాద ఆధిపత్య భావజాలంతో 19వ శతాబ్దంలో కింది స్థాయి కులాలపై అణిచివేతలు అసమానతలు అన్నీఇన్నీ కావని, మనుషులను అసమాన విలువలతో వర్గీకరించి వారిని ఊరికి దూరంగా ఉంచేవారని తెలిపారు. వారు విధంగానే నడుచుకోవాలని ప్రజలకు ఆంక్షలు విధించే వారున్నారు. ఇలాంటి సంఘటనలను చూసి చలించిన పెరియార్ అణిచి వేతకు గురవుతున్న ప్రజలను చేరదీసి వారికి అవగాహణ కల్పించి తన ఉపన్యాసాలతో ఉత్సహపరుస్తూ మనువాద సిద్ధాంతంపై రాజీలేని పోరాటం చేసి మనిషిని మనిషిగా గౌరవించుకునే గొప్ప సమాజాన్ని నిర్మించిన



సంఘసంస్కర్త అని కొనియాడారు. ఈ సందర్భంగా టీపీవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నర్సింగ్ రావు (చిట్టి) మాట్లాడుతూ నేటి యువత పెరియార్ ను ఆదర్శంగా తీసుకోవాలని, అసమానతలు అణచివేతలేని సమ సమాజన్ని నిర్మించడమే పెరియార్ కు ఇచ్చే అసలైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి అఖిల్, బాలానగర్ మండల కార్యదర్శి మల్లేష్, నాయకులు మోహన్ బాబు, సాయి కుమార్ తదతరులు పాల్గొన్నారు.

## చేవెళ్లలో పెరియార్ రామస్వామికి ఘన నివాళులు



**- యువత పెరియర్ అడుగుజాడల్లో నడిచి ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలి**

**- చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి**

**చేవెళ్ల డిసెంబర్ 24(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల మండల కేంద్రంలో మనువాద వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేసిన పెరియార్ రామస్వామి నాయకర్ వర్ధంతి కార్యక్రమాన్ని భారత నాస్తిక సంఘం జిల్లా అధ్యక్షుడు నాగని ఆర్కే ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పెరియార్ రామస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలకు గౌరవం లేకుండా కులం, మతం పేరుతో ఏళ్ల నుంచి అసమానతలకు కారణమైన మనువాద వ్యవస్థపై ఆత్మగౌరవ పోరాటం చేసిన వ్యక్తి



రామస్వామి అన్నారు. బహుజన సమాజాన్ని కులాల పేరుతో విడదీసి, ఆత్మగౌరవం లేకుండా అవమాన పరిచిన మనువాదుల గుండెల్లో తుపాకీ తూటగా మారిన గొప్ప సంఘసంస్కర్త పెరియార్ రామస్వామి అని కొనియాడారు. పేదలకు ఆత్మగౌరవం దక్కినప్పుడే సమాజంలో అసమానతలు తొలగి అందరికీ సమాన హక్కులు ఉంటాయని చెప్పిన పెరియార్ రామస్వామి నేటి సమాజానికి ఆదర్శం అన్నారు. ప్రతీ ఒక్కరు పెరియార్ మార్గంలో నడిచి ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెవెళ్ల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బేగారి రాములు, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్, న్యాయవాది రామకృష్ణ, ఆనంద్, రమేష్, మద్దెల నర్సింలు, శేఖర్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ చరిత్రను ప్రజలకు చాటి చెప్పాలి

**- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కే రామస్వామి**

**- ఆలూరు గ్రామంలో 100 సంవత్సరాల సిపిఐ పార్టీ గోడపత్రిక ఆవిష్కరణ**

**చేవెళ్ల డిసెంబర్ 24(ప్రజా జ్యోతి):**

సిపిఐ పార్టీ చరిత్రను సాధించిన ఉద్యమ ఫలితాలను ప్రజలకు వివరించాలని రాష్ట్ర సమితి సభ్యుడు కే రామస్వామి పిలుపునిచ్చారు. సీపీఐ పార్టీ ఆవిర్భవించి వందేళ్లు పూర్తి కావస్తున్న నేపథ్యంలో శతాబ్ది ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం చేవెళ్ల మండలం ఆలూరు గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి రామస్వామి ఆవిష్కరించారు. అనంతరం సిపిఐ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ... భారతదేశంలో 1925 డిసెంబర్ 26న కాన్పూర్ నగరంలో సిపిఐ పార్టీ ఏర్పడిందని 2024 డిసెంబర్ 24 తో 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100 వసంతాలలోకి అడుగుపెడుతున్న సిపిఐ పార్టీ చరిత్రను ఉద్యమ ఫలితాలను గ్రామ గ్రామాల్లో ప్రజలకు వివరించడానికి ప్రతి సిపిఐ కార్యకర్త ప్రచారం నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా చేవెళ్లతోపాటు ఇతర ప్రాంతాలలో భారీ బహిరంగ సభలు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

నియోజకవర్గాల్లోని అన్ని మండల కేంద్రాలలో సభలు ప్రదర్శన నిర్వహించాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.



భూమికోసం భుక్తి కోసం వేటి చాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటం తెలంగాణ సాయుధ పోరాటం తెలంగాణ మలిదశ ఉద్యమంలో సిపిఐ పాత్ర చారిత్రత్మకమైదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ కార్యదర్శి పోచయ్య, సిపిఐ పార్టీ నాయకులు కృష్ణ గౌడ్, మంజుల, శివ, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**-సిపిఎం పార్టీ నాయకులు శ్రీను నాయక్ డిమాండ్**
**-నూతన సిపిఎం పార్టీ గ్రామ కమిటీ కమిటీ ఎన్నిక**

**నందిగామ, డిసెంబర్ 24(ప్రజాజ్యోతి):**

కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఎం పార్టీ నాయకులు శ్రీను నాయక్ డిమాండ్ చేశారు. ఈరోజు ఫరూక్నగర్ మండలం చింతగూడ గ్రామం లో సిపిఎం పార్టీ చింతగూడ శాఖ మహాసభ జరిగింది. ఈ మహాసభకు హాజరై మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని, వాటి అమలు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు చేస్తూ కోసం నిరంతరం ప్రభుత్వాన్ని వెంటాడుతామని ఆయన అన్నారు. అనంతరం మహాసభను ఉద్దేశించి వారు మాట్లాడుతూ దేశంలో అధికారంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాస్తూ ప్రజా వ్యతిరేక విధానాలు అమలంబిస్తూ పేద మధ్యతరగతి ప్రజల జీవితాలతో ఆటలాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అమలు చేయకుండా దేశంలో కులమత బేధాలు రెచ్చగొడుతూ దేశాభివృద్ధి గాలికి వదిలేయడం దాంతోపాటు బడా పెట్టుబడిదారులు కార్పొరేట్ సంస్థలకు కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తూ పేద ప్రజల జీవితాలతో ఆటలాడుతుంది బిజెపి ప్రభుత్వం ఉదాహరణకు ఈ మధ్యకాలంలో పార్లమెంట్ సాక్షిగా అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని అవహేళన చేస్తూ మాట్లాడడం మీరు తెలిసిన విషయమే. అలాగే తెలంగాణ రాష్ట్రంలో గతంలో ఉన్నటువంటి ప్రభుత్వం పేదలు బడుగు బలహీన వర్గాలు కార్మికులు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి మొత్తాన్ని గాలికి వదిలేసి నేను చెప్పింది వేదం అన్నట్టు విర్రవీగిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పి తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి ఆరు వాగ్దానాలు వెంటనే అమలు చేయాలి, అలా కాకుండా ఇప్పుడు అప్పుడు కాలయాపన



చేస్తున్నారు కాబట్టి సిపిఎం పార్టీ సభ్యులుగా కార్యకర్తలుగా మనమంతా కలిసి ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై న్యాయమైన పోరాటాలు చేసి మనకు రావాల్సినటువంటి వాటాను హక్కును సాధించుకోవాలని వారి విజ్ఞప్తి చేయడం జరిగింది . నూతన సిపిఎం పార్టీ గ్రామ కమిటీ కమిటీ ఎన్నిక సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శులుగా వంగూరు శంకరయ్య మరియు ఆవుల వెంకటేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది కమిటీ సభ్యులుగా సత్యం శివకుమార్, యాదయ్య, మల్లారెడ్డి, శంకరమ్మ, తరుణ్ కుమార్, బి .ప్రవీణ్ కుమార్, బి. శివకుమార్, అర్జునమ్మ, పద్మమ్మ, సరస్వతి, యాదమ్మ, అంజి, శివమణి, శ్రీనివాసు, రవి, జగన్, లింగమ్మ, బాలమ్మ తదితరులను ఎన్నుకోవడం జరిగింది. ఈ మహాసభలో ఈ కమిటీ రాబోయే రోజుల్లో గ్రామంలో ఇల్లు లేని పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి ఐదు లక్షలు ఇవ్వాలని స్థానిక పరిశ్రమల్లో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని మహాసభ నుంచి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఈ ప్రాంతంలో నిరంతరం ప్రజల సమస్యల పైన పోరాటం చేయడం జరుగుతుంది అని విజ్ఞప్తి చేశారు.

# హోంమంత్రి అమిత్ షా వైఖరి రాజ్యాంగ విరుద్ధం

**- అమిత్ షాను పార్టీ నుంచి భర్తరఫ్ చేయాలి**
**- డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు**

**చేవెళ్ల డిసెంబర్ 24(ప్రజా జ్యోతి):**

రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా వైఖరి రాజ్యాంగ విరుద్ధమని అతనిని వెంటనే బర్తరఫ్ చేయాలని డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు డిమాండ్ చేశారు. మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వంలో హోంశాఖ మంత్రిగా అమిత్ షా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అంబేద్కర్ పేరును పలకటం ఫ్యాషన్ కాదని అది సమానత్వం, స్వాతంత్రం సామాజిక మార్పు కోసం జరిగిన విప్లవానికి ప్రతీక అని పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వం వచ్చాక దేశంలో హిందూ మతోన్మాదంతో అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చాలని, అదేవిధంగా దాని ఆనవాలు లేకుండా చేయాలని అనేక ఎత్తుగడలు వేస్తూ ఏదో ఒక రూపంలో దళితులను మైనార్టీలను ప్రశ్నించే వాళ్లను అణిచివేస్తూ హిందుత్వ విధానాలను అమలు చేస్తుందని అన్నారు. దళితులు బడుగు బలహీన వర్గాలు నేడు దేశంలో స్వేచ్ఛ వాయువులను పిలుస్తున్నారంటే కేవలం అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా ఇచ్చిన హక్కు తప్ప ఏ దేవుడు ఇచ్చింది కాదని అన్నారు. ఎన్నికల ముందు అంబేద్కర్ పేరు



జపం చేసి అధికారంలోకి వచ్చిన బిజెపి నేడు అంబేద్కర్ పేరు ఎత్తకూడదని చెప్పటం సిగ్గుచేటు అన్నారు. వెంటనే అమిత్ షా వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. హోమ్ మంత్రి పదవిని తొలగించి పార్టీ నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

# పెద్ద అంబర్ పేట్ లో ఫోర్జరీ డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్లు చేస్తున్న వ్యక్తులు అరెస్ట్

**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 24( ప్రజాజ్యోతి)**

పెద్ద అంబర్ పేట్ సబ్ రిజిస్టార్ ఆఫీసులో ఫోర్జరీ డాక్యుమెంట్లు సృష్టించి రిజిస్ట్రేషన్లు చేస్తున్న వ్యక్తులను హయత్ నగర్ పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం కర్మన్ ఘాట్ గ్రీన్ పార్క్ కాలనీ లో నివసిస్తున్న మూడవత్ దీప్లా నాయక్, నందనవనంలో నివసిస్తున్న కితవత్ ఫుల్ సింగ్, అబ్దుల్లాపూర్ మెట్టు లో నివసిస్తున్న మాచ గోని రంగయ్య, బిరాధర్ మారుతి, స్వామి నాయక్, రమేష్ నాయక్ తోపాటుగా మరికొందరు వ్యక్తులు కలసి చాలా కాలం నుండి ఎటువంటి రిజిస్ట్రేషన్లు జరగని ప్లాట్లను గుర్తించి ఆ ప్లాట్ ల యొక్క సీసీ కాపీల ద్వారా ఒరిజినల్ డాక్యుమెంట్స్ కు ఏ మాత్రం తీసిపోని విధంగా ఫోర్జరీ డాక్యుమెంట్స్ సృష్టించి ఆ డాక్యుమెంట్స్ ద్వారా అమాయకులను మోసం చేసి రిజిస్ట్రేషన్లు చేయడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలో గండి చెరువు గ్రామ రెవిన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 183, 186,187,188,189 లలో చాలా కాలంగా రిజిస్ట్రేషన్లు జరగని కొన్ని ప్లాట్లను గుర్తించి ఆ ప్లాట్ ల యొక్క సీసీ కాపీ ద్వారా ఫోర్జరీ డాక్యుమెంట్లు సృష్టించి వీటిని నకిలీ వ్యక్తుల ద్వారా ఫోర్జరీ డాక్యుమెంట్లతో ఉషా కిరణ్ మూవీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు, మార్గదర్శి ఫైనాన్స్ సంస్థకు విక్రయించడం జరిగింది.వీరు చేస్తున్న మోసాలను గుర్తించిన ఒక ప్లాటు ఓనర్ వాణి భర్త శ్యాం ప్రసాద్ హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో మంగళవారం సదరు వ్యక్తులపై ఫిర్యాదు చేయడం జరిగింది. కేసు నమోదు చేసిన ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ సదరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు.



# నిండు పార్లమెంటరీ సమక్షంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అవమానించడం చాలా బాధాకరం

**-కూన శ్రీశైలం గౌడ్**



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 24(ప్రజా జ్యోతి )**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పరిధిలోని తూంకుంట మందాయపల్లి అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ పార్లమెంటరీ సమావేశాలలో కేంద్ర హోం శాఖ మంత్రివర్యులు అమిత్ షా భారత రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ అవమానించిన విధానాన్ని తీవ్రంగా ఖండించడం జరిగింది.. అనంతరం మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ కలిసి వినతి పత్రం అందజేస్తూ కేంద్ర మంత్రివర్యులు అమిత్ షా తగిన చర్యలు తీసుకోవాలని కూన శ్రీశైలం గౌడ్ కోరడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, ఇంచార్జ్ జంగయ్య యాదవ్, పరమేశ్వర్ రెడ్డి, భూపతి రెడ్డి, చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# డబుల్ బెడ్ రూం ఇళ్ల సముదాయంలోని పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**-ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 24(ప్రజా జ్యోతి )**

పెట్ బషీరాబాద్ లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ హౌసింగ్ బోర్డ్, విద్యుత్ శాఖ, జిహెచ్ఎంసితో పాటు పలు విభాగాల అధికారులు మరియు నియోజకవర్గంలోని దుందిగల్, డి. పోచంపల్లి, బహదూర్ పల్లి, బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల లబ్ధిదారులతో మౌళిక వసతుల కల్పనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చి వారు ఆత్మగౌరవంతో బ్రతకాలనే ఆలోచనతో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ విశాలవంతమైన గదులతో కూడిన ఇండ్లను నిర్మించి ఇచ్చారన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారులకు త్రాగునీటి వసతి, విద్యుత్ సదుపాయం, రోడ్లతోపాటు ఇతర మౌలిక వసతుల పనులను వెంటనే పూర్తి చేసి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారు సంతోషంగా వారికి కేటాయించిన ఇళ్లలో నివాసం ఉండేటట్లు చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు రవాణా సౌకర్యం కల్పించేందుకు ఇప్పటికే బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేశామని, రానున్న రోజుల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల నుంచి నగరంలోని అన్ని ప్రాంతాలకు చేరుకునేలా రవాణా సౌకర్యాన్ని కల్పించడంతోపాటు మౌలిక వసతులను పూర్తిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, జక్కుల విజయ శ్రీనివాస్, గోపాల్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ ఎల్లకంటి శ్రీను, నల్తూరి కృష్ణ, మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రవీందర్ యాదవ్, హౌసింగ్ బోర్డ్ ఇంజనీరింగ్ ఈఈ పీవీ. రవీందర్, డిఈలు మారుతి, నరసయ్య, విద్యుత్ శాఖ డిఈఈ సత్తెమ్మ, ఏఈ సిహెచ్. రమేష్, జిహెచ్ఎంసి ఈఈ లక్ష్మీ గణేష్, డిఈ పాపమ్మ, దుందిగల్ ఏఈ సురేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు

**– ఛన్గోముల్ ఎస్సై మధుసూదన్ రెడ్డి**

**చేవెళ్ల డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి):**



క్రిస్మస్ పర్వదినం సందర్భంగా చేవెళ్ల పార్లమెంట్ పూడూర్ మండల పరిధిలోని గ్రామాల క్రైస్తవ సోదరులందరికీ చంగముల్ ఎస్సై మధుసూదన్ రెడ్డి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రిస్మస్ అంటే కరుణ ప్రేమ క్షమా సహనం దాతృత్వం త్యాగం ఇవన్నీ ఏసు తన జీవితం ద్వారా మానవాళికి అందించిన మహోన్నత సందేశాలని మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. తద్వారా మానవాళిని సత్య పదం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గ నిర్దేశం చేశారన్నారు. దుర్మార్గం నుంచి సన్మార్గానికి అమానుషత్వం నుంచి మానవత్వానికి, చెడు నుంచి మంచికి దురాశ నుంచి దాతృత్వం త్యాగాలకు ఏసు బాటలు వేశారని మధుసూదన్ రెడ్డి అన్నారు. మండల ప్రజలందరికీ మంచి జరిగేలా ఎల్లప్పుడూ ఆ కరుణామయుని ఆశీస్సులు దీవెనలు లభించాలని ఎస్సై మధుసూదన్ రెడ్డి ఆకాంక్షించారు

# మాజీ కేంద్ర మంత్రి మల్లికార్జున్ గౌడ్ 22వ వర్ధంతి

**-పుష్పాంజలి ఘటించిన ఎమ్మెల్యే గాంధీ, సతీమణి భాగ్యలక్ష్మి**



**శేరిలింగంపల్లి, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి):**

మాజీ కేంద్ర మంత్రి మల్లికార్జున్ గౌడ్ 22 వ వర్ధంతి సందర్భంగా వారి భార్య భాగ్యలక్ష్మి,ఆయన బాల్య మిత్రుడు బి ఎన్ చారి,కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి నల్లగండ్ల లోని మల్లికార్జున్ గౌడ్ సమాధి వద్ద పుష్పాంజలి ఘటించి, వారి పవిత్ర ఆత్మకి శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేసిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... కేంద్ర మాజీ మంత్రి మల్లికార్జున్ గౌడ్ ( 1941 మే 14 – 2002 డిసెంబరు 24) పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను అని, ఆయన జీవితం ఎంతో మందికి ఆదర్శప్రాయం అని,రాజకీయాల్లో కొత్త ఒరవడిని సృష్టించారు అని,ఆయన సేవలు అమోఘం అని,ఆయన ఆరుసార్లు లోక్‌సభ సభ్యుడిగా పనిచేశాడు అని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కూడా పనిచేశాడు. భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ తరపున 5వ లోక్‌సభ, 6వ లోక్‌సభ, 7వ లోక్‌సభ, 9వ లోక్‌సభ, 10వ లోక్‌సభ, 11వ లోక్‌సభలలో పార్లమెంట్ సభ్యుడిగా ప్రాతినిధ్యం వహించాడు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి నాలుగు సార్లు,మెదక్ లోక్‌సభ నియోజకవర్గం నుండి రెండుసార్లు ఎన్నికయ్యాడు.రైల్వేలు, విద్య, సాంఘిక సంక్షేమం,సమాచార –ప్రసార, రక్షణశాఖలకు కేంద్ర మంత్రి, కేంద్ర రాష్ట్ర మంత్రి హోదాలో భారత కేంద్ర ప్రభుత్వంలో పనిచేశాడు అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.కేంద్ర మాజీ మంత్రి మల్లికార్జున్ గౌడ్ కుటుంబ సభ్యులకు,శ్రేయభిలాషులకు, అభిమానులకి నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాను అని మల్లికార్జున్ గౌడ్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నాను అని,వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని, పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, నాగరాజు,చింతకింది రవీందర్ గౌడ్, నరేందర్ గౌడ్,విష్ణు వర్ధన్ రెడ్డి, పాండు గౌడ్, రాజు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# యాదవుల హక్కు పోరాట సమితి సమావేశం లో బేరి రామచంద్ర యాదవ్

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి):**




యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేక రాములు యాదవ్,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శెట్టి వంశీ మోహన్ యాదవ్ ఆధ్వర్యంలో యాదవుల హక్కుల గురించి సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో సమావేశం నిర్వహించారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల బిసి ఐక్యవేదిక చైర్మన్ తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.యాదవ సమాజం మహాసభ పత్రిక ప్రకటనలు చేస్తూ సంఘాల నాయకులు వివిధ ఆర్గనైజేషన్లకు చెందిన యాదవ పెద్దలు ప్రెస్మీట్లో యాదవులకు మంత్రి పదవి ఇవ్వాలని ఏకగ్రీవంగా ఆమోదించి ప్రకటన చేయడం జరిగింది మొదటగా మేకల రాములు తమ యొక్క సందేశంలో సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యునిగా పది సంవత్సరాలపాటు ఏకధాటిగా ప్రజల్లో ఉంటూ ఎన్ని కష్టాలు వచ్చినా అన్నిటికి తెగించి కాంగ్రెస్ పార్టీని ముందుకు నడిపించిన అంజన్ కుమార్ యాదవ్ కి మంత్రివర్గంలో చోటు కల్పించి బీసీలకు న్యాయం చేయాలని రాములు కోరడం జరిగింది ఒకవేళ మంత్రి పదవి ఇవ్వని పక్షములో ఇందిరాపార్క్ వద్ద ధర్నా నిర్వహిస్తాం అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల నుండి యాదవులకు పిలుపునిస్తూ లక్షకు పైగా యాదవులను సమీకరించి యాదవుల సత్తా తెలంగాణ రాష్ట్రంలో ఏమిటో మేము నిరూపిస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ శెట్టి వంశమోహన్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యాదవులకు,బీసీ సమాజానికి చాలా అన్యాయం జరిగింది దాన్ని పూడ్చుకోవటానికి కాంగ్రెస్ పార్టీ బలోపేతంగా ఉండి అధికారంతో తెలంగాణలో మనుగడ సాగించాలంటే బీసీలకు సముచిత న్యాయం చేయాలి మంత్రివర్గంలో స్థానం కల్పించాలి ముఖ్యంగా యాదవ సమాజం గౌడ సమాజం మున్నూరు కాపు ముదిరాజ్ సమాజాలు ఎంత కష్టపడి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొని వచ్చాయి అందరికి తెలుసు అందుకని మేమెంతో మాకంత మీరు ఎట్టి పరిస్థితుల్లో బీసీలకు న్యాయం చేయాలని అదేవిధంగా యాదవ సమాజం సుమారుగా 15%. మాజీ ఎంపీ ప్రముఖ యాదవ నాయకుడు అంజన్ కుమార్ యాదవ్ ని ఎట్టి పరిస్థితుల్లోనైనా మంత్రివర్గంలో చోటు కల్పించి యాదవ సమాజానికి న్యాయం చేయాలని కోరుచున్నాము 10 సంవత్సరాల పాటు ఎంపీగా ఉండి సోనియాగాంధీ రాహుల్ గాంధీ గారి ఆధ్వర్యంలో పనిచేస్తూ తెలంగాణ సాధనలో అంజన్ కుమార్ ఏ రకంగా పనిచేశారో అందరికీ తెలుసు. ముఖ్యఅతిథిగా హాజరైన బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ జనాభాలో సగం కంటే ఎక్కువ ఉన్న బీసీలకు సగం మంత్రి పదవులు ఇవ్వాల్సింది కానీ దామాషా ప్రకారం మంత్రి పదవులు దక్కలేదు బీసీలకు అన్యాయమే జరిగింది యాదవ సమాజం 15% ఉన్న ముఖ్యమంత్రి పదవి కూడా ఇవ్వలేదు యాదవులు గౌడ్స్ ముదిరాజ్ పద్మశాలి మున్నూరు కాపు మరి ఇతర బీసీ సముదాయాలు ఓట్లు వేస్తేనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది బీసీలకు న్యాయం జరగాలి అదే రకంగా యాదవ సమాజానికి న్యాయం జరిగేటట్లు అంజన్ కుమార్ యాదవ్ గారిని ఆయన సేవలను గుర్తించి మంత్రి పదవి ఇవ్వాల్సిందిగా కోరుచున్నాము 10 సంవత్సరాల పాటు ఎంపీగా ఉండి తెలంగాణ కోసం అహర్నిశలు శ్రమించి సోనియా గాంధీ రాహుల్ గాంధీ గారి యొక్క సహాయంతో తెలంగాణ సాధించడం అందరికీ తెలుసు మందాడి అంజన్ కుమార్ యాదవ్ కి మంత్రి పదవి ఇవ్వాలి.ఈ కార్యక్రమంలో యాదవ సమాజ అధ్యక్షులు రాములు యాదవ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వంశీ మోహన్ యాదవ్, ఎల్లావుల చక్రధర్ యాదవ్, బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ యువజన సంఘం అధ్యక్షులు మధు యాదవ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు పాములేటి యాదవ్,మరముని శ్రీశైలం యాదవ్, గొడిగే శ్రీనివాస్ యాదవ్, జి రవి యాదవ్, అశోక్ యాదవ్, సీనియర్ జర్నలిస్ట్ పిడికిలి ఆర్కె కృష్ణ యాదవ్,మల్లేష్ యాదవ్, వీరేందర్ యాదవ్, బత్తుల శ్రీనివాస్ యాదవ్, యాదవ్ విజన్ న్యూస్ ఛానల్ శ్రీనివాస్ యాదవ్, ఆర్కే సాయన్న డీసీ ఫెడరేషన్ అధ్యక్షులు మరియు పెద్దలు అభిమానులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా కొంగర లో భారీ ర్యాలీ లో పాల్గొన్న చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ పామెన భీమ్ భరత్





**షాబాద్ డిసెంబర్24(ప్రజాజ్యోతి)**

AICC పిలుపు మేరకు టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలతో ఈరోజు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ,రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహా రెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ భీమ్ భరత్ కొంగరలోని అంబేద్కర్ గారి విగ్రహం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు సత్యనారాయణ రెడ్డి గారు, రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ గారు, రంగా రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి భార్గవ్ రామ్ తొలకట్ట సత్య నారాయణ చిలుకూరు రాజు,కుమార్,నవాబ్ పేట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్,యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉపేందర్ రెడ్డి, జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ సభ్యులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు,పార్టీ ఇన్చార్జిలు,మండల పార్టీ అధ్యక్షులు,డివిజన్ పార్టీ అధ్యక్షులు,NSUI విభాగం నాయకులు,యువజన కాంగ్రెస్ విభాగం నాయకులు,మహిళ విభాగం నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు,ST, SC, BC మరియు మైనారిటీ సెల్ నాయకులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు,కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియానాయకులు,తదితరులు పాల్గొన్నారు..

# సోదర భావంతో క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

-కుల మతాలకు అతీతంగా సోదర భావంతో క్రిస్మస్ వేడుకలు
-చర్చిల్లో ప్ర త్యేక ప్రార్థనలు
-ఏసుక్రీస్తు బోధనలు
-ఆరాధనలతో మార్మోగిన చర్చిలు
-హితబోధ చేసిన ఆయా చర్చిల పాస్టర్లు

(ప్రజాజ్యోతి డిసెంబర్24/తలకొండపల్లి)



తలకొండపల్లి మండల కేంద్రంలోని కులమతాలకు అతీతంగా సోదర భావంతో క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. క్రిస్మస్ విందుకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాస్టర్లు సత్య రాజు తో పాటు 4 మండలాల పాస్టర్లు పూల బొక్కేసులు అందజేసి స్వాగతం పలికి ఘనంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సన్మానించారు. మంగళవారం మండల కేంద్రంలోని న్యూజెరు సలేం గాస్ఫ్ చర్చి ప్రాంగణంలో ఏర్పాటుచేసిన క్రిస్మస్ విందు సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం, సమాధాన ఆత్మీయ సహవాస పాస్టర్స్ వెల్పర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చర్చి ప్రాంగణంలో మంగళవారం ఘనంగా క్రిస్మస్ విందు వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక ప్రార్థన ల్లో క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. క్రీస్తు పుట్టక గురించి సందేశాన్ని అందించారు. పాపులను రక్షించుటకు ఏసుక్రిస్తు ఈ లోకంలోకి వచ్చాడని అన్నారు. ఈ లోకంలో ప్రతి ఒక్కరూ ఇతరులపై ప్రేమతో మెలగాలని, శాంతిని నెలకొల్పడానికి మాత్రమే ప్రభువైన ఏసుక్రీస్తు ఈ లోకంలోకి వచ్చాడని తెలిపారు,ఏసు ప్రభువును కొలుస్తూ భక్తులు ఆలాపించిన దైవభక్తి గీతాలు, కీర్తనలు అలరించాయి. తెలంగాణ ఏర్పాటు అనంతరం సీఎం నేతృత్వంలో క్రిస్మస్ వేడుకలను అధికారికంగా ఎంతో వైభవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. విందులో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని క్రైస్తవ సోదరురులతో కలిసి డిన్నర్ చేస్తారని చెప్పారు. విందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాస్టర్లు ఏసుక్రీస్తు జన్మదిన విశిష్టతను వివరించారు.నేతలు చర్చిలకు వెళ్లి కేక్ కట్‌చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. నజరేతు చర్చిలో కానుకలు పంపిణీ చేశారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని రంగారెడ్డి జిల్లా లోని 4 మండలా కేంద్రాలు, గ్రామాల్లోని చర్చిల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాట నర్సింహ,మాజీ ఎంపీటీసీ అంబాజీ, మాజీ ఉప సర్పంచ్,అజీజ్, సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి,డిగ్రీ కృష్ణయ్య, కే నర్సిరెడ్డి,రఘు రాములు,డైరెక్టర్లు అంజయ్య గుప్తా,చర్ల వెంకట్ రెడ్డి,అజీమ్. పార్టీ నాయకులు రవీందర్ యాదవ్, చెన్నకేశవులు,ఆరిపు,యాదగిరి, నరసింహ,పాస్టర్లరు వినయ్ కుమార్, సుజన కుమార్,ఆనంద్,జీవనరత్నం, ఆశీర్వాదం,లక్ష్మణ్ నాయక్,సఫియా బేగం,ఆరోగ్యం తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తులో దివ్యాంగులకు మరింత చేయూతనిస్తాం

- మన ఊరు మనబడి వ్యవస్థాపకులు ఎండి సాబేర్
- కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి ఇబ్రహీం
- దాదేమియా జ్ఞాపకార్థం ఉచిత బస్పాసులు అందజేత

యాచారం, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి):



చింతపట్లలో స్వర్గీయ దాదేమియా జ్ఞాపకార్థం మంగళవారం ఆయన కుమారులు కాంగ్రెస్ నాయకులు ఎండి ఇబ్రహీం, మన ఊరు మనబడి వ్యవస్థాపకులు, రాష్ట్ర పిఈటీల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి సాబేర్ తమ సొంత ఖర్చులతో 60 మంది దివ్యాంగులకు ఉచిత బస్సు పాసులను అందజేశారు. ఈ సందర్భంగా సాబేర్ మాట్లాడారు. దివ్యాంగుల కుటుంబాలకు భవిష్యత్తులో మరింత అండగా ఉంటూనే వారి అభివృద్ధికి సహకరిస్తామని అన్నారు. గతంలో దివ్యాంగుల పిల్లలకు రెండేళ్లుగా సొంత డబ్బులతో ఉచిత బస్సు పాసులను సమకూర్చినట్లు పేర్కొన్నారు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో మరికొందరికి కుట్టుమిషన్లు, సైకిళ్లు లబ్ధి పొందేలా కృషి చేశామన్నారు. దివ్యాంగులకు అండగా నిలుస్తూనే గ్రామాభివృద్ధిలో భాగస్వాములు అయ్యేందుకు తోడ్పాటును అందిస్తామని పేర్కొన్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు ఇబ్రహీం మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. దివ్యాంగులు ఇబ్రహీం సాబేర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో హైదరాబాద్ డిపో అధికారి శివరాజ్ గౌడ్, వికలాంగుల గ్రామ అధ్యక్షుడు గౌరిగె శ్రీశైలం, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో రైతులకు ఉపాధి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రేణు రెడ్డి

-ఎమ్మెల్యే సహకారంతో రైతులకు ఉపాధి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రేణు రెడ్డి

(ప్రజాజ్యోతి డిసెంబర్24/తలకొండపల్లి)

తలకొండపల్లి మండల పరిధిలో మంగళవారం గట్టు ఇప్పలపల్లి గ్రామానికి చెందిన రైతులకు తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం సబ్సిడీ ద్వారా మన కలవకుర్తి ఎమ్మెల్యే గౌరవనీయులు కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో 31 మంది రైతులకు స్పింక్లర్ పైపులను మంజూరు చేయించింది ఈ యొక్క పైపులను గట్టు ఇప్పలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులకు అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవిడ్,రేణు రెడ్డి,సొప్పరి శ్రీను,శెట్టి రాజశేఖర్,మట్ట అంజయ్య,కిషన్ వాల్మీకి,చంద్రమౌళి, ఏదుల మచ్చందర్,పరమేష్,పవన్ వాల్మీకి,బొల్లి బలరాం,రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత వైద్య శిబిరాలకు మంచి స్పందన గ్రామాల ప్రజలు

- ఉచిత వైద్య శిబిరాలకు మంచి స్పందన గ్రామాల ప్రజలు
-మైసిగండిలో విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం



(ప్రజాజ్యోతి డిసెంబర్24/తలకొండపల్లి)

ఉప్పల చారిటబుల్ ట్రస్ట్, జరుపుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్,గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉచిత వైద్య శిబిరాలుదరంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల పరిధిలోని మైసిగండి గ్రామపంచాయతీలో మంగళవారం తలకొండపల్లి జెడ్పిటిసి తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్, జరుపుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలకు ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందని డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్లు, కడ్తాల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరత్ నాయక్ మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఆనంద్‌లి మాజీ సర్పంచ్ తులసి రామ్ నాయక్ లతో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరంలో వైద్యులు ఉప్పల అఖిల్,పరీక్షలు చేసి అనంతరం అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజల కోసం ఉచితంగా నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్య శిబిరాలను ప్రజలు సద్వినియోగపరచుకొని ఆరోగ్యంగా జీవించాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో సుమారుగా 211 మందికి పైగా రోగులను పరీక్షించి మందులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ సేవియా నాయక్, మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ పాండు నాయక్, మాజీ ఎంపీటీసీ రమేష్,నాయకులు భీమ్లా నాయక్, బిమ్లాల్,భాస్కర్, బిక్క్య,మహేష్ గౌడ్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలన

- సర్వేను పరిశీలించిన ఎంపీడీవో నరేందర్ రెడ్డి
- 6,414 దరఖాస్తుల పరిశీలన, 46.50 శాతం సర్వే పూర్తి
- ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులు 13,768

యాచారం, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి):



అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి చేకూర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ను తీసుకొచ్చిందని ఎంపీడీవో నరేందర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ముమ్మరంగా కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే పురోగతిని ఎంపీడీవో పరిశీలించారు. గత ఏడాది డిసెంబర్ 28 నుంచి ఈ ఏడాది జనవరి 6 వరకు జరిగిన ప్రజా పాలనలో 13,768 దరఖాస్తులు వచ్చాయని సోమవారం నాటికి 6,414 దరఖాస్తులను పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పరిశీలించి మొబైల్ యాప్ ద్వారా వివరాలను సేకరించారని 46.59 శాతం సర్వే పూర్తయినట్లు ఎంపీడీవో పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి చేకూర్చే ఆవశ్యకత ఉందని ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సర్వే నిర్వహించాలని సూచించారు. నమోదు వివరాలు సరిగా ఉన్నాయో లేవో సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల వివరాలను పగడ్బందీగా యాప్ లో నమోదు చేయాలని సూచించారు.

## ప్రపంచానికి ప్రేమ తత్వాన్ని బోధించిన మహానుభావుడు ఏసుక్రీస్తు...

-ఆయన ప్రబోధించిన జీవిత సత్యాలను ప్రతి ఒక్కరూ పాటించాలి....

-తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్...

కూకట్ పల్లి, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి) :



ప్రపంచానికి ప్రేమ తత్వాన్ని బోధించిన మహానుభావుడు ఏసుక్రీస్తు అని, ఆయన ప్రబుదించిన జీవిత సత్యాలను ప్రతి ఒక్కరు పాటించాలని తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ అన్నారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ నువ్వలే నీ పొరుగువారిని ప్రేమించు అంటూ బైబిల్ లో ఏసుక్రీస్తు చెప్పిన సందేశం ప్రతీ మనిషి పాటిస్తే ప్రపంచంలో వివాదాలు, యుద్ధాలే ఉండవని ఈ సందర్భంగా తెలిపారు. తప్పులకు క్షమాపణలు కోరడం.. బాధితులకు అండగా నిలవడమే క్రిస్మస్ చెప్పే సందేశమని అన్నారు. ప్రపంచానికి ప్రేమ, సేవ, కరుణ, త్యాగం, క్షమాగుణం... వంటి అద్భుతమైన జీవన మార్గాలను అందించిన జీసస్ స్ఫూర్తిని కొనసాగించేందుకు మనమంతా ఒకరినొకరు గౌరవించుకుంటూ ఆదర్శవంతమైన సమాజాన్ని నిర్మించుకుందామని పిలుపునిచ్చారు. ఆ ఏసుక్రీస్తు దయతో తెలంగాణలో ప్రజలంతా పాడిపంటలు, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని గొల్ల జాన్ ప్రార్థించారు.

## కేంద్ర హోంమంత్రి తీరును తప్పుబట్టిన పల్లె ప్రజలు

-రాజ్యాంగ నిర్మాతను అవమానించిన అమిత్ షా దేశానికీ క్షమాపణ చెప్పాలి

-మాజీ సర్పంచులు ప్రజాప్రతినిధులు యువకుల డిమాండ్



తాండూర్ డిసెంబర్ 24 ప్రజా జ్యోతి:-

తాండూర్ మండలం మల్కాపూర్ గ్రామంతో పాటు పలు గ్రామాల ప్రజలు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించి వినతి పత్రాలు సమర్పించారు. తాండూర్ శాసన సభ్యులు మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై చేసినటున అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా అన్ని గ్రామాలలో రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వినతి పత్రాలు సమర్పించే కార్యక్రమాన్ని చేపట్టమన్నారు. రాజ్యాంగ నిర్మాతను అవమానించిన అమిత్ షా వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి రాజ్యాంగం కల్పించిన హక్కును అనుభవిస్తున్న కేంద్ర హోం శాఖ మంత్రి పదవికి రాజీనామా చేసి భారత దేశ ప్రజలకు క్షేమపన చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాపూర్ గని కార్మిక సొసైటీ చైర్మన్ పందరి, డైరెక్టర్లు వడ్ల మల్లేశం,బోయిని నర్సుసిలు,ప్యాలమద్ది మౌలాన, మాజీ ఉపసర్పంచ్ అబ్దుల్ మజీద్,కొల్లి ఎల్లప్ప,మైనోదీన్, మేడికొండ వెంకటయ్య, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సోదర భావంతో క్రిస్మస్ పండుగను జరుపుకోవాలి

- చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ ఆగి రెడ్డి
- ఏసుక్రీస్తు చూపిన శాంతి మార్గంలో నడవాలి
- చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్
- చేవెళ్లలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



చేవెళ్ల డిసెంబర్ 24(ప్రజా జ్యోతి):

ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలను సోదర భావంతో శాంతియుతంగా జరుపుకోవాలని చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ ఆగి రెడ్డి సూచించారు. మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలో అట్లాస్ ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలకు చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ ఆగి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్ వైస్ చైర్మన్ రాములు, మండల మహిళా అధ్యక్షురాలు సమత వెంకట్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం చేవెళ్ల మండల పాస్టర్స్ సంఘంతో కలిసి సెమీ క్రిస్మస్ వేడుకలో కేక్ కట్ చేసి ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలను అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలకు సమాన అవకాశాలు కల్పించేలా ఈనెల 25 న జరుపుకునే క్రిస్టమస్ పండుగను పురస్కరించుకొని మండలంలోని క్రైస్తవులందరిని ఒకే చోట చేర్చి సెమీ క్రిస్మస్ వేడుకలు అధికారికంగా నిర్వహించడం శుభ సూచికమని అన్నారు. ఏసుక్రీస్తు చూపిన శాంతి మార్గంలో నడవడం వల్ల ఎన్నో సమస్యలకు పరిష్కార మార్గం దొరుకుతుందన్నారు. పేద క్రిస్టియన్లకు ప్రభుత్వము అండగా ఉంటుందన్నారు. ఏసు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలతో క్రిస్మస్ పండగను స్నేహ భావంతో శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. అనంతరం ప్రేమ విందును ప్రారంభించారు. చేవెళ్ల మండల ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, ముడిమ్యాల మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, చేవెళ్ల మండల యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ నాయకుడు సుశాంత్, వివిధ గ్రామాల పాస్టర్లు జాంగిర్, డానియల్, సమియల్, పురుషోత్తం, రామచంద్రయ్య, బురాన్ సురేష్, వివిధ గ్రామాల క్రైస్తవ సోదరీ సోదరీమణులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యం

- బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అనంత్ రెడ్డి
- ముడిమ్యాల గ్రామ బూత్ అధ్యక్షుల ఎన్నిక



చేవెళ్ల డిసెంబర్ 24(ప్రజా జ్యోతి):

బీజేపీ పార్టీతోనే దేశ అభివృద్ధి సాధ్యమని బిజెపి చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి అత్తెలి అనంత్ రెడ్డి అన్నారు. మంగళవారం చేవెళ్ల మండలం ముడిమ్యాల గ్రామంలో నిర్వహించిన బూత్ అధ్యక్షుల ఎన్నికకు సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బూత్ నెం.265 అధ్యక్షుడిగా ఊరడి కృష్ణ, బూత్ నెం. 266 అధ్యక్షుడిగా చాకలి శివ ప్రసాద్(నాని)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం అనంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ భద్రత, దేశ అభివృద్ధి కోసం పాటుపడే ఏకైక పార్టీ బీజేపీ అని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రజలు బిజెపి పార్టీ మోడీ నాయకత్వం కోరుకుంటున్నారని అన్నారు. గ్రామాలలో బిజెపి పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ఇప్పటికే రికార్డు స్థాయిలో సభ్యత్వాలు నమోదు చేస్తున్నామని, ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఊరడి రాములు, వెంకటేష్, చాకలి వెంకటేష్, ఊరడి జంగయ్య, అంజయ్య, మల్లేశ్, మల్లయ్య, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద చేసిన వ్యాఖ్యలు

-తెలంగాణ ఫిషర్మెన్ రంగారెడ్డి జిల్లా చైర్మన్ నారాయణపురం మహేందర్ ముదిరాజ్ వాక్యాలు ఖండించారు



మరినాబాద్ డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి)

తెలంగాణ మత్స్యకార సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ గా మెట్టు సాయికుమార్ గారిని నియమించడం పట్ల కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద చేసిన వ్యాఖ్యలు సరైనది కాదని, గత బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మత్స్యకార సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ గా పిట్టల రవీందర్ ముదిరాజ్ ను నియమించినప్పుడు ఎందుకు విమర్శలు చేయలేదని తెలంగాణ ఫిషర్మెన్ కాంగ్రెస్ కమిటీ రంగారెడ్డి జిల్లా చైర్మన్ నారాయణపురం మహేందర్ ముదిరాజ్ ఖండించారు. కార్యక్రమంలో తెలంగాణ ఫిషర్మెన్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపాక తిరుపతి ముదిరాజ్, రాష్ట్ర అధికార ప్రతినిధి గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్, ఫిషర్మెన్ కాంగ్రెస్ ఖమ్మం జిల్లా చైర్మన్ బొమ్మకంటి సైదులు ముదిరాజ్, మొయినాబాద్ మండల చైర్మన్ తలారి బిక్షపతి ముదిరాజ్, ఫిషర్మెన్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బైకును ఢీకొన్న కారు.. అక్కడికక్కడే వ్యక్తి మృతి

-తక్కల్లపల్లి తండా వద్ద రోడ్డు ప్రమాదం

యాచారం, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి):

సాగర్ రహదారిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి నిండు ప్రాణాన్ని మృత్యువు కబళించింది. యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మంగళవారం సిఐ నరసింహారావు తెలిపిన వివరాల మేరకు తక్కల్లపల్లి తండాకు చెందిన ఆంగోత్ హరి (45). హరి యాచారం నుండి తన బైక్ (ఏపీ 28 కే 9613) పై తక్కల్లపల్లి తండాకు వస్తుండగా ఈ క్రమంలో మాల్ నుంచి హైదరాబాద్ కు వెళ్లే కారు (టీఎస్ 07 కేడీ 7223) తక్కల్లపల్లి తండాకు రాగానే డ్రైవర్ నిర్లక్ష్యంతో అతివేగంతో ఎదురుగా వచ్చి బైక్ ను ఢీకొంది. దీంతో హరి అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషయమై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని సీఐ పేర్కొన్నారు.

# కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ను మంత్రి పదవి నుంచి తొలగించాలి

- భారత జాతిని అవమానపరిచే విధంగా అమిత్ షా వ్యాఖ్యలు
- అమిత్ షా ను మంత్రి పదవి నుంచి తొలగించాలి
- కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేత
- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు,పరిగి ఎమ్మెల్యే డాక్టర్



టి.రామ్మోహన్ రెడ్డి

పరిగి, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి):

పార్లమెంట్ సమావేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వాక్యాలు చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ను మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆదేశాలతో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సూచనలతో వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పరిగి డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు నిరసన తెలిపారు. వికారాబాద్ పట్టణము లోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి, అనంతరం కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి భారత జాతిని అవమానపరిచే విధంగా అమిత్ షా వ్యాఖ్యలు చేశారని అన్నారు. భారత రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర వహించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి చులకన చేసి మాట్లాడడం అనేది చాలా బాధాకరమైన విషయమని అన్నారు. నరేంద్ర మోడీ అమిత్ షా ఇద్దరు





తోడు దొంగలు, మోడీ అమిత్ షా కలిసి దేశ రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు చేస్తున్నారని అన్నారు. దానిలో భాగంగానే అంబేద్కర్ ను ఈ విధంగా చులకన చేసి మాట్లాడుతున్నారని అన్నారు. ఈ నిరసన కార్యక్రమం కేవలం ప్రారంభం మాత్రమే ఇంక ముందు ముందు చాలా నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. కలెక్టర్ కు వినతిపత్రం అందించి దేశవ్యాప్తంగా ఉన్న డిసిసిల ద్వారా వినతి పత్రాలను కలెక్టర్ల ద్వారా భారత రాష్ట్రపతికి అమిత్ షా ని మంత్రి పదవి నుంచి వెంటనే తొలగించాలి అని డిమాండ్ చేస్తున్నామని అని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ పట్టణ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పర్సన్ మంజుల, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరశు రాం రెడ్డి, కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు పరిగి పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్ రెడ్డి, వైస్ చైర్మన్ అయుబ్, మండల అధ్యక్షులు అశోక్ కుమార్, సురేందర్ ముదిరాజ్, అన్నెం ఆంజనేయులు, చిన్న నరసింహులు, సర్వర్, అక్బర్, కూడుముల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# చక్రం పల్లి లో శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి ఉత్సవాలు ముగింపు

మోమిన్ పేట్ డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి)



మోమిన్ పేట్ మండల్ పరిధిలోని చక్రం పల్లి గ్రామంలో శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి ఉత్సవాలు ముగింపు కార్యక్రమాన్ని పురస్కరించుకొని మంగళవారం గ్రామాలలో ప్రజలు నాయకులు దర్శించుకునిప్రత్యేక పూజలు నిర్వహించి ముగించారు ఈ సందర్భంగా గ్రామాలలో ప్రజలు దైవభక్తి అలవర్చుకోవాలని గ్రామస్తులు కోరారు ప్రతినిత్యం దేవాలయం కు వెళ్లి పూజలు చేయాలని అన్నారు శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి ఉత్సవాలను 21 నుండి మొదలుకొని 24 వరకు నిర్వహించారు 21వ తేదీ శనివారం భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి సేవ 22 ఆదివారం అభిషేకం ధ్వజారోహణ పుణ్యా వచనం అనంతరం స్వామివారి కళ్యాణం అగ్నిగుండం ప్రవేశం స్వామి వారి ఊరేగింపు సాయంత్రం నాలుగు గంటలకు ఒగ్గు కథ వీరభద్ర స్వామి భాగవతం 23 ఆధ్యాత్మిక ప్రవచనం గండ జ్యోతులు వెలిగించుట బండ్లతో ఊరేగింపు చేయుట 24 మల్లన్న నాగవెల్లి ఎల్లమ్మ బోనాలు తదితర కార్యక్రమాలను అంగారంగా వైభోగంగా గ్రామ ప్రజలు నిర్వహించారు గ్రామాల నుంచి భజన భక్తులు శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి వారి నామ స్మరణతో గ్రామంలో మారుమోగింది మంగళ వాయిద్యాలతో అంగారంగా వైభవంగా స్వామివారి ఉత్సవాలను గ్రామ ప్రజలు జరుపుకోవడం జరిగిందన్నారు ఈ ఉత్సవాలకు వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శించుకుని అన్నప్రసాదాలు స్వీకరించి మొక్కులను తీర్చుకోవడం జరిగిందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో బాల్ రెడ్డివెల్చల్ విష్ణువర్ధన్ రెడ్డి డాక్టర్ విష్ణు బోగురాల వెంకట్రెడ్డి మాజీ సర్పంచి కేదాస్ గౌడ్ మాజీ ఉపసర్పంచి శ్రీనివాస్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# కిండర్ లా ప్లే స్కూల్ లో ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు





పరిగి, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి):

వికారాబాద్ జిల్లా పూడూరు మండలం ఉమ్మెంతాల్ గ్రామంలో కిండర్ లా ప్లే స్కూల్ లో కరస్పాండెంట్ బాబా అర్చన ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో సెమి క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కరస్పాండెంట్ బాబా అర్చన క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతి విద్యార్థి మంచి నడవడిక, నైతిక విలువలు పెంపొందించుకోవాలని అలాగే ఉన్నత చదువులు చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం చిన్నారులు క్రిస్మస్ సంబంధించి సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అదేవిధంగా క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకుని ఉమ్మెంతాల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు, ఇతర చిన్నారులకు శాంట మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# వెన్నెల గద్దర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మంచనల్లి శ్రీనివాస్

పరిగి, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి):



తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ డాక్టర్ వెన్నెల గద్దర్ ను మంగళవారం హైదరాబాదు లోని తెలంగాణ సాంస్కృతిక కార్యాలయం లో అంబేద్కర్ విజ్ఞాన వేదిక వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంచనల్లి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసిన సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెన్నెల గద్దర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామ గ్రామాన తిరిగి ప్రజలను చైతన్యం చేసిన గద్దర్ అడుగుజాడల్లో కళాకారులు నడవాలని మహనీయుల ఆశయ సాధన కోసం కుల, మత ప్రాంతాలకు అతీతంగా కళాకారులు తమ యొక్క గొంతును వినిపించాలని బలహీన వర్గాల పక్షాన నిలబడాలని, మహనీయులు అలాగే గద్దర్ కలలుగన్న సమ సమాజం కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని తెలంగాణ సాంస్కృతిక సారథి వెన్నెల తెలియజేశారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**-ఎంపీడీవోకు వినతి పత్రం సమర్పించిన కార్మిక సంఘాలు**

**తాండూర్ డిసెంబర్ 24 ప్రజా జ్యోతి**



:- గ్రామ పంచాయతీ పరిధిలో పనిచేసే కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జెఎసి, సీఐటీయు, ఏఐటీయూసీ, టియుసిఐ, ఐఎఫ్ టి యు తెలంగాణ గ్రామ పంచాయితీ కారోబార్, బిల్ కలెక్టర్ల సంఘాల ఆధ్వర్యంలో తాండూర్ ఎంపీడీవో విశ్వ ప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం నాయకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ గ్రామ పంచాయితీ పరిధిలో పనిచేసే కార్మికులను ప్రభుత్వం రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే జీఓ నెం. 51ని సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. అంతే కాకుండా కేటగిరీల వారీగా వేతనాలను పెంచి కారోబార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని కోరారు. కార్మికులకు రావలసిన బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని కోరారు. ప్రభుత్వం స్పందించి తక్షణమే న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ ను అవహేళన చేసిన అమిత్ షా :

**-అమిత్ షాను కేంద్ర మంత్రివర్గం నుండి తొలగించాలి:**

**- బీఎస్పీ నాయకులు ఈస్వప్ప, అంబేద్కర్ సంఘం నాయకులు యు రమేష్ బాబు**



**కొడంగల్ డిసెంబర్ 24 ప్రజా జ్యోతి న్యూస్ :**

గతగతవారం పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డా"బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవహేళన చేసినట్లు బీఎస్పీ పార్టీ నాయకులు ఇస్వప్ప, అంబేద్కర్ సంఘం నాయకులు రమేష్ బాబు లు ఆరోపించారు. ఈసందర్భంగా మంగళవారం కొడంగల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన వ్యక్తం చేశారు. తక్షణమే కేంద్ర మంత్రి పదవి నుంచి అమిత్ షా ను తొలగించాలనీ, తాను మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకొని యావత్ భారత దేశానికి క్షమాపణ చెప్పాలని అమిత్ షాను డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో డివిఎంసి మెంబర్ దస్తప్ప, డిబిఎస్ యు నాయకులు లింగం సాయిలు, గౌరగళ్ళ కృష్ణ, సాయిలు, చిన్నయ్య, రేణుక, పవన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మృతి

**నాగర్ కర్నూల్, డిసెంబర్ 24ప్రజా జ్యోతి**



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ రామస్వామి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జిల్లా ఎస్పీ డ్రైవర్ గా పనిచేస్తున్న కానిస్టేబుల్ రామస్వామి(35)మంగళవారం సాయంత్రం బైక్ పై వెళ్తుండగా ప్రమాదం వర్షాత్తు హిమాలయ హొటల్ సమీపంలో విద్యుత్ స్తంభానికి ఢీ కొట్టిన ప్రమాదంలో రామస్వామి తలకు తీవ్ర గాయాలు కాగా జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.

## వినియోగదారులకు న్యాయం చేకూరేలా అవగాహన కల్పించాలి





**- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్**

**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 24(ప్రజా జ్యోతి)**

డిజిటల్ విధానము, వర్చువల్ విచారణ ద్వారా వినియోగదారులకు న్యాయం చేకూర్చేలా అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టర్ రేట్ లోని పౌరసరపారాల అధికారి కార్యాలయంలో ప్రతి సంవత్సరం డిసెంబర్ 24న జరుపుకునే జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ.... ప్రతి పౌరునికి వినియోగదారుల హక్కుల గురించి తెలియజేసే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. వినియోగదారుల సమస్యలపై అధికారులు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. వినియోగదారుల హక్కులకు ఎటువంటి భంగం కలగకుండా, వారికి న్యాయం చేకూర్చే దిశగా అధికారుల పని చేయాలని ఆయన తెలిపారు. వినియోగదారులకు జాతీయ వినియోగదారుల దినోత్సవం పై అవగాహన కల్పిస్తూనే వారి యొక్క ఉద్దేశాలను, సూచనలు, సలహాలను కూడా పరిగణలోకి తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల అధికారి మోహన్ బాబు, జిల్లా మేనేజర్ విజయలక్ష్మి, ఎస్సిడబ్ల్యూడిఓ మల్లేశం, తూనికలు కొలతలు శాఖ జిల్లా అధికారి రియాజ్, చౌక ధరల దుకాణాల సంఘం జిల్లా అధ్యక్షుడు జూకా రెడ్డి, గ్యాస్ ఏజెన్సీ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## చైన్ స్నాచింగ్ కి పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్





**-10 తులాల బంగారం స్వాధీనం**

**-వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి**

**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి):**

చైన్ స్నాచింగ్ కు పాల్పడుతూ దొరకకుండా తిరుగుతున్న దొంగలను పట్టుకొని 10 తులాల బంగారాన్ని రికవరీ చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి తెలిపారు. మంగళవారం వికారాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి మాట్లాడుతూ.... గత కొంతకాలంగా చైన్ స్నాచింగ్ కు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగలను పట్టుకోవడం జరిగిందన్నారు. వికారాబాద్ జిల్లాలోని బొంరాస్ పేట్, వికారాబాద్ లో, కులక్చర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో సెప్టెంబర్ నెల లో చైన్ స్నాచింగ్ కేసులు నమోదయ్యాయి. దీనిని విచారణ జరుపగా హైదరాబాద్ బండ్లగూడ కు చెందిన ఏం.డీ జావిద్,మరో మైనర్ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. వీరు ఒంటరిగా తిరిగే మహిళలే టార్గెట్ గా చేసుకొని దొంగతనాలు చేస్తారన్నారు. సీసీటీవీ ఆధారంగా దొంగలను గుర్తించి, దొంగలు అయిన ఎండి జావిద్, మరో మైనర్ ను కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ జిల్లా, హుంనాబాద్ లోని తేజస్ లడ్జిలో సిసిఎస్ పోలీసులు పట్టుకోవడం జరిగిందన్నారు. వీరు నేరం చేసే విధానం డిఫరెంట్ ఉంటుందని, చైన్ స్నాచింగ్ చేయడానికి ముందుగా వారు ద్విచక్ర వాహనం పైన గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలు సేవించి, వారి వద్ద పేపర్ స్ప్రే, వేటకుడవలతో వస్తారన్నారు. మహిళల మెడలో ఉండే గొలుసులను అపహరించుకొని పోతారని చెప్పారు. మరో ట్విస్ట్ ఏంటంటే ఆదివారాలు వీరు దొంగతనాలు నేరాలకు పాల్పడ్డారన్నారు. రాష్ట్రంలో వివిధ పోలీస్ స్టేషన్లో దాదాపు వీరిపై సుమారు 15 వరకు కేసు నమోదయి ఉన్నట్లు తెలిపారు.దొంగలను అరెస్టు చేసి రిమాండ్ చేసినట్లు తెలిపారు.దొంగలను పట్టుకోవడంలో కేసును చేదించడంలో సిసిఎస్ ఇన్స్పెక్టర్ బలవంతయ్య, అన్వర్ పాషా, హెచ్సిఎస్ చెన్నయ్య గౌడ్, జనార్ధన్, శివకుమార్, పి సి ఎస్ లు కృష్ణారెడ్డి, రాఘవేందర్ రెడ్డి, అంజప్ప, రామకృష్ణ లను జిల్లా ఎస్పీ అభినందించి రివార్డులు అందజేశారు.

## ఘనంగా మిట్ట పరమేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

పరిగి, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి):





బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మిట్ట పరమేశ్వర్ రెడ్డి జన్మదినం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా లొంక హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పరిగి పట్టణంలో ఉన్నటువంటి బాలికల అనాధాశ్రమాలలో వస్త్రాలు దానం చేసి వాళ్లతో పాటు కేక్ కట్ చేసి మిట్ట పరమేశ్వర్ రెడ్డి జన్మదినం ను జరుకున్నారు. అదే విధంగా అనాధాశ్రమం లోని బాలికలకు వస్త్రములు అందజేసారు. ఈ సందర్భంగా మిట్ట పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ జన్మదినం ను చిన్నారుల మధ్య జరుపుకోవడం చాలా ఆనందంగా వుందని అన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ హై స్కూల్లో క్రిస్మస్ వేడుకలు





కొడంగల్ డిసెంబర్ 24 ప్రజా జ్యోతి న్యూస్ ::

కొడంగల్ మున్సిపల్ కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ హై స్కూల్ లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా విద్యార్థులు పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. శాంటా క్లాస్ విద్యార్థులను అలరించారు . అంతకుముందు ప్రిన్సిపాల్ మక్సుద్అలీ శాంతా క్లాస్ తో కలిసి కేకును కట్ చేసి వేడుకలు జరుపుకొన్నారు . అనంతరం కృష్ణవేణి టాలెంట్ హై స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తమ పాఠశాలలో మతాలకు అతీతంగా పండుగలు జరుపుకోవడం ఆనవాయితీలో భాగంగానే క్రిస్మస్ పండుగ వేడుకలు నిర్వహించామని తెలుపుతూ ప్రపంచ మానవాళికి ఏసుక్రీస్తు శాంతి , ప్రేమను ప్రబోధించారని శాంతి,ప్రేమలే మూలమని చాటి చెప్పారని విద్యార్థులకు తెలిపారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు లో పాల్గొన్న విద్యార్థులకు శాంటా క్లాస్ తో కలిసి విద్యార్థులకు బహుమతులు అందజేశారు కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన విహారయాత్రకు ఆర్థిక సాయం అందించిన

### -మార్కెట్ కమిటీ చైర్మన్ జి మాధవరెడ్డి



బషీరాబాద్ డిసెంబర్ 24 ప్రజా జ్యోతి

బషీరాబాద్ మండలం జీవన్గి జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థులు విజ్ఞా న విహారయాత్రకు వెళ్తున్న సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ జి మాధవరెడ్డి విద్యార్థులకు 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ సందర్భంలో ఉపాధ్యాయులు విద్యార్థులు మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, ఆర్ఎంపీ డాక్టర్ చంద్రశేఖర్, పోషప్ప, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలుచేసి అవమానించినందుకు హెూం మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి





### -కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కలాల్ నర్సింహులు గౌడ్

బషీరాబాద్ డిసెంబర్ 24 ప్రజా జ్యోతి

పార్లమెంట్లో కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు హెూం మంత్రి పదవికి వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కలాల్ నర్సింహులు గౌడ్ డిమాండ్ చేశారు. బషీరాబాద్ మండల కేంద్రంలో మంగళవారం రోజు అంబేద్కర్ బొమ్మ దగ్గర తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి ఆదేశాలనుసారంగా అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూంమంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరసింహులు గౌడ ఆధ్వర్యంలో అంబేద్కర్ బొమ్మకు పూలమాలవేసి మెమోరండం సమర్పించి నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కలాల్ నర్సింహులు గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి,సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మార్కెట్ వైస్ చైర్మన్ చందర్ నాయక్, యూత్ ప్రభంజనం శ్రీనివాస్, డైరెక్టర్ సత్యం, రాము నాయక్, మాట్లాడుతూ అంబేద్కర్ వ్రాసినటువంటి రాజ్యాంగం తోని ఈరోజు ప్రతి ఒక్క రాజకీయ నాయకుడు పదవులు అనుభవిస్తున్నారని అన్నారు. కులమత బేధం లేకుండా 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిన నేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. వారిపైనే అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సమంజసంమని అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ అవమానించి మాట్లాడినందుకు కేంద్ర హెూం మంత్రి శాఖకు వెంటనే రాజీనామా చేయాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు, మాజీ ఎంపిటిసి నరేష్ చౌహన్, డైరెక్టర్ లు మునీర్, హనుమంతు, నరేష్, మహేందర్ రెడ్డి, నరేష్, పెంటప్ప, సిద్దు ,కాలిద్, శ్రీనివాస్, మాణిక్ రావ్, శ్రీహరి ,దన్ సింగ్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బషీరాబాద్ మార్కెట్ కమిటీ పాలకవర్గం సమావేశం

బషీరాబాద్ డిసెంబర్ 24 ప్రజా జ్యోతి



బషీరాబాద్ మండల కేంద్రంలో ని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మంగళవారం రోజు ఏఎంసి చైర్మన్ గిరిజాపురం మాధవరెడ్డి అధ్యక్షతన మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి మాట్లాడుతూ మార్కెట్ కమిటీ భవనం, కాంపౌండ్ వాల్, పలు అంశాలపై చర్చించి తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు. రైతులకు మార్కెట్ కమిటీ ద్వార వ్యవసాయానికి సంబంధించిన ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎటువంటి నష్టం రాకుండా చూస్తామని పేర్కొన్నారు. మార్కెట్ కమిటీకి సంబంధించిన పలు విషయాలు చర్చించుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్ర నాయక్, అభిబ్ అల్వి కార్యదర్శి, డైరెక్టర్ లుమోహన్, సత్యం, మునీర్ మహేందర్ రెడ్డి, నరేష్ పెంటప్ప నరేష్, అనూప్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఐనాపూర్ గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం





దోమ డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి) :

వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామంలో ఉపాధ్యాయులు కీర్తిశేషులు లక్ష్మారెడ్డి జ్ఞాపకార్థం మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు పూర్వ విద్యార్థులు వాలీబాల్ టోర్నమెంటును ప్రారంభించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. అయినాపూర్ జెడ్ పి హెచ్ ఎస్ పూర్వ విద్యార్థులు ఉత్తమ లక్ష్యాలు సాధించడానికి కీర్తిశేషులు లక్ష్మారెడ్డి కృషి మరువలేనిదని అన్నారు. తను రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని తెలిపారు. అతని జ్ఞాపకార్థం పూర్వ విద్యార్థులు వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా సేవకుడు భాస్కర్ గౌడ్, ఉపాధ్యాయులు మహేందర్,వెంకటేష్, రాములు,కాలప్ప శివకుమార్,మంజుల, నవీన్,నాజిత్,మాజీద్ విద్యార్థులు రాఘవేందర్,దిలీప్,గోపాల్,నల్ల సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంకేపల్లి గ్రామ ప్రజలకు పోలీసు సిబ్బందిఅవగాహన సదస్సు కల్పించడం జరిగింది



మోమిన్ పెట్ డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి)

నమస్కారం. ఈరోజు అనగా సాయంత్రం 6 గంటలకు ఎంకేపల్లి గ్రామంలోని పంచాయతీ ఆఫీస్ ఆవరణంలో మోమిన్పేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ గార్ల ఆధ్వర్యంలో మూఢనమ్మకాల పై, , మద్యపానం పై, దొంగతనాలపై వివిధ రకాల నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని కళాజాత బృందాల చేత నిర్వహించడం జరుగుతుంది కాబట్టి గ్రామ ప్రజలందరూ ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయగలరని మనవి చేయుచున్న మీ కారోబార్ ఎన్కేపల్లి

## పేదింటి పెళ్లికి సర్కారు సాయం:- చేవెళ్ల ఎమ్మెల్యే "కాలే యాదయ్య" గారు.



మోమిన్ పెట్ డిసెంబర్ 24( ప్రజా జ్యోతి)

ఈరోజు చేవెళ్ల ఎమ్మెల్యే "కాలే యాదయ్య" గారు నవాబ్ పేట్ మండలానికి చెందిన లబ్దిదారులకు మంజూరైన 85 కళ్యాణ లక్ష్మి / షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.దఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... తెలంగాణలో పేదింటి పెళ్లికి సర్కారు ఆర్థిక సాయంతో తోడు నిలుస్తున్న రాష్ట్రం తెలంగాణ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## దంగాపూర్ శ్రీ శ్రీ గురుదాస్ స్వామీజీకి ఘనంగా సన్మానించిన







**-పూల తోట రామదాస్ మఠం అధ్యక్షుడు డి కృష్ణ, పి వీరారెడ్డి, పాండు సౌకర్,**

బషీరాబాద్ డిసెంబర్ 24 ప్రజా జ్యోతి

బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామానికి దంగాపూర్ శ్రీశ్రీ గురుదాస్ స్వామీజీ ఈనెల 19 తారీఖు నాడు కర్ణాటక రాష్ట్రం నుండి పూల తోట రామదాసు మఠంకు చేరుకోవడం జరిగింది. జీవన్గి పూల తోట రామదాసు మఠం భజన, భక్తులు అధ్యక్షుడు గ్రామ పెద్దలు శ్రీ గురు దాస్ స్వామీజీకి ఆహ్వానించడం జరిగింది, ఈ సందర్భంలో భారీగా డబ్బులతో మహిళలు హారతితో స్వాగతం పలికారు. 19 తారీకు నుండి 23 తారీకు వరకు భారీగా భక్తులు, మహిళలు చేరుకొని భజనలతో స్వామీజీ పల్లకి సేవ ప్రతిరోజు గుడి చుట్టూ తిరుగుతూ ఓం నమశ్శివాయ , ఓం నమో నారాయణ అని ప్రాంతమంతా మారుమోగిపోయింది. వచ్చిన భక్తులకు అందరికీ శ్రీ శ్రీ గురు దాస్ స్వామీజీని భక్తులు దర్శించుకొని మొక్కలు తీర్చుకున్నారు. ఐదు రోజులు వచ్చిన భక్తులకు పూల తోట రామదాసు మఠం అధ్యక్షుడు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది .శ్రీ గురుదాస్ స్వామీజీని ప్రత్యేకంగా జీవన్గికి ఆహ్వానించిన మఠం అధ్యక్షుడు డి కృష్ణ, పట్లోళ్ల వీరారెడ్డి, పాండు సౌకరి, ఈ కార్యక్రమం విజయవంతమైన సందర్భంగా శ్రీ గురుదాస్ స్వామీజీ కి ఘనంగా శాలువ పూలమాలతో సన్మానించి స్వామీజీ ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూల తోటరాందాస్ మఠం భజన భక్తులు, పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామ యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి పెద్ద పీట

**- రూ 46. 48 కోట్లు మంజూరు**

**- జిల్లావ్యాప్తంగా తీరనున్న విద్యుత్ కష్టాలు**

**- ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**



వనపర్తి, డిసెంబరు 24 (ప్రజా జ్యోతి):

వనపర్తి జిల్లా వ్యాప్తంగా ఏళ్ల తరబడి ఉన్న విద్యుత్ సమస్యలు తొలగనున్నాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు సంబంధిత శాఖ మంత్రివర్యులకు, ఉన్నత స్థాయి అధికారులకు సమర్పించుకున్న విన్నపాల ఫలితంగా నేడు 46.48 కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయనీ ఆయన ప్రకటనలో తెలిపారు. విద్యుత్ స్తంభాల మార్పునకు, కొత్త స్తంభాల ఏర్పాటుకు, విద్యుత్ లైన్ల షిఫ్టింగ్ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల మంజూరు, ఉప కేంద్రాల ఏర్పాటు, 33 కెవి లైన్ ఏర్పాటు,11 కెవి లైన్ లో షిఫ్టింగ్ తోపాటు అనేక సమస్యలను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించి నివేదికలు సమర్పించారు. అందుకు సానుకూలంగా స్పందించిన సంబంధిత శాఖ మంత్రివర్యులు నిధులు మంజూరు చేస్తూ పనులను వేగవంతంగా చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో వనపర్తి జిల్లా పరిధిలో పరిష్కార చర్యలు వేగవంతంగా కొనసాగుతున్నాయి. దినదినాభివృద్ధి చెందుతున్న వనపర్తి నియోజకవర్గంలో భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవికి వనపర్తి నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా ప్రారంభమైన క్యాంప క్రికెట్ టోర్నమెంట్





నాగర్ కర్నూల్, డిసెంబర్ 24 ప్రజా జ్యోతి

నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్లో మూడు రోజులపాటు నిర్వహించే క్యాంప క్రికెట్ పోటీలను మంగళవారం డి.ఎస్.పి బుర్రి శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో రాణించాలని క్రీడల పట్ల మానసిక మరియు శారీరక దృఢత్వం పెరుగుతుందని,క్రీడలపై ఆసక్తి ఉన్న క్రీడాకారులకు ఇలాంటి క్రీడలు చాలా అవసరమని,ఈ క్రీడలు నిర్వహించిన రిలయన్స్ క్యాంప్ ప్రతినిధులను ఆయన అభినందించారు. రేపటి మ్యాచ్లో పోలీస్ టీం కూడా ఆడుతుందని అన్నారు.యువత డ్రగ్స్ కి దూరంగా ఉండాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.కే.డి ఎజన్సీ అధినేత నవీన్ హాదేకార్,రిలయన్స్ క్యాంప్ ప్రతినిధులు జె.డి.సురేష్,ప్రియదర్శిని, నిర్వహకులు ఎం.డి.ఖాజా,సతీష్,రాఘవ,భవాని ప్రసాద్ లు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ని అవహేళన చేసిన అమిత్ షా ని బర్తరఫ్ చేయాలని భారీ ర్యాలీతో కాంగ్రెస్ పార్టీ నాయకులు





**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 24:**

అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ పిలుపుమేరకు జోగులంబ గద్వాల్ జిల్లాలో మంగళవారం రోజున నిరసన ర్యాలీగా అంబేద్కర్ చౌక్ నుండి కలెక్టర్ ఆఫీస్ కార్యాలయంవరకు భారీ ర్యాలీతో వెళ్లడం జరిగింది.కలెక్టర్ కి.వినతి పత్రం అందించిన అనంతరం మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్.మాజీ జెడ్పీ చైర్మన్ సరిత బి.ఎస్ కేశవ్ గద్వాల మున్సిపల్ ఛైర్మెన్ టిపిసిసి ప్రతినిధి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ వారు మాట్లాడుతూ..భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ని పార్లమెంటులో అంబేద్కర్ ని అవహేళన చేసి మాట్లాడినటువంటి హోం శాఖ మంత్రి అమిత్ షాను బర్తాఫ్ చేయాలని అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగం వల్లనే అమిత్ షా ఒక పదవిలో ఉన్నాడు అనే విషయాన్ని మరచినట్టు ఉన్నాడు అలాంటి వ్యక్తి పార్టీలో ఉండడం చాలా సిగ్గుచేటుగా ఉందని మరియు అలాంటి వ్యక్తి పార్లమెంటులో అడుగుపెట్టడానికి కూడా వీలు లేకుండా చేయాలని మరియు రాజ్యాంగం గురించి తెలియని వ్యక్తి పార్లమెంటులో ఉండడం మరి చిగుచేటని వారు మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ మాజీ జెడ్పిటిసిలు మాజీ ఎంపిటిసిలుమరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ అనుబంధం సంస్థ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా కోర్ట్ ప్రభుత్వ న్యాయవాదిగా పెరికె.బాబు పియర్స్ నియామకం

**నాగర్ కర్నూల్,డిసెంబర్ 24**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ న్యాయవాది పెరికె. బాబు పీరియర్స్ ను నాగర్ కర్నూల్ జిల్లా కోర్టు ప్రభుత్వ న్యాయవాదిగా నియమిస్తూ రాష్ట్ర న్యాయశాఖ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది.న్యాయవాది పెరికె. బాబు పీరియర్స్ గత 35 సంవత్సరాల నుండి న్యాయవాద వృత్తిలో కొనసాగుతూ గతంలో శ్రీ లీడర్ ఎయిడ్స్ కౌన్సిల్ గా, లోక్ అదాలత్ సభ్యుడిగా, వరుసగా మూడు పర్యాయాలు న్యాయవాదుల సంఘం అధ్యక్షులుగా సేవలు అందించారు.తన పైన విశ్వాసం ఉంచి ఈ అవకాశం కల్పించి తనకు సహకరించిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి,శాసన సభ్యులు డాక్టర్.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి,నాగర్ కర్నూల్ జిల్లా న్యాయవాదులకు బాబు పియర్స్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పెరికె. బాబు పియర్స్ నియామకం సందర్భంగా నాగర్ కర్నూల్, కొల్లాపూర్,అచ్చంపేట్,కల్వకుర్తి బార్ సీనియర్ జూనియర్ న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపారు.



## మద్దిలేటి స్తూపం దగ్గర ఆకుల భూమయ్యకు నివాళి

**గద్వాల(ప్రజా జ్యోతి) డిసెంబర్ 24:**

గద్వాల జిల్లా కేంద్రంలో మాదిలేటి స్తూపం దగ్గర ఆకుల భూమయ్యకు నివాళి అర్పించిన అనంతరం ప్రజాఫ్రంట్ వారు మాట్లాడుతూ..ఆకుల భూమయ్య బీఈడీ చదివే సమయంలో రాడికల్ స్టూడెంట్ యూనియన్ ఉత్తర తెలంగాణ కార్యదర్శిగా పని చేశాడు.1969లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో.భూస్వామ్య వ్యతిరేక పోరాటాల్లో తపాలాపూర్ జంట హత్యలు జగిత్యాల జైత్రయాత్రలో కీలకంగా పని చేశాడు.భూమయ్య ఉపాధ్యాయుడిగా పని చేస్తూనే ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఏపీటీఎఫ్ ను స్థాపించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి ఏపీటీఎఫ్ జిల్లా కమిటీలు ఏర్పాటు చేసి ఆ సంఘానికి 1992 వరకు రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేశాడు.విప్లవ భావజాలం కలిగిన ఆయనను మావోయిస్టు పార్టీ అప్పటి పీపుల్స్‌వార్ సానుభూతిపరులుగా గుర్తించడంతో రహస్యంగా మావోయిస్టు పార్టీకి సహకరిస్తున్నారనే కారణంతో భూమయ్యను అరెస్టు చేశారు.ఆకుల భూమయ్య పై పోలీసుల నిఘా కొనసాగించడంతో ఏపీటీఎఫ్ లో ఏర్పడ్డ విభేదాల కారణంగా డెమొక్రటిక్ టీచర్స్ ఫ్రంట్ డీటీఎఫ్ ను స్థాపించి అధ్యక్షుడిగా పని చేశాడు. ఆయన తెలంగాణ ప్రజల ప్రాంతీయసమస్యలతోపాటు ఉపాధ్యాయ విద్యార్థుల సమస్యలపై అనేక పోరాటాలు చేశాడు.తెలంగాణ ప్రాంతంలో విద్యా మహాసభల పేరిట సదస్సులు నిర్వహిస్తూ ఈ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయంపై 1994 నుంచి తీవ్ర నిర్బంధం మధ్య ఉపాధ్యాయ విద్యార్థి సమస్యలపై ఉద్యమించాడు. తెలంగాణ రాష్ట్రం కోసం ప్రత్యేకంగా 2001లో తెలంగాణ జనసభను స్థాపించి దానికి రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేశాడు.తెలంగాణ జనసభను పోలీసులు పీపుల్స్‌వార్ పార్టీ లీగల్ సంఘంగా భావించి ఆయనను అరెస్ట్ చేసి జైలుకు పంపారు.ఆయన జైల్లో ఉంటూ కూడా తెలంగాణ వాదాన్ని వినిపించి తెలంగాణ ఉద్యమానికి అంకితమయ్యాడు. జనసభపై పోలీసు నిర్బంధం పెరగడంతో గద్దర్ సారథ్యంలో ఏర్పడ్డ తెలంగాణ ప్రజాఫ్రంట్‌కు అధ్యక్షుడిగా ఉంటూ వివిధ రాజకీయ పార్టీలు చేస్తున్న న్యాయమైన పోరాటాలకు మద్దతు పలికాడు.ఆకుల భూమయ్య 25 డిసెంబర్ 2013న బషీర్‌బాగ్ లో జరిగిన ప్రజాస్వామిక తెలంగాణపుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్ని ఇంటికి చేరుకునే సమయంలో రాత్రి హైదరాబాద్ నల్లకుంట విద్యానగర్ దగ్గర రాజ్యం చే చంపబడ్డాడు అని మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజాఫ్రంట్ సంకర ప్రభాకర్.తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ జక్కులవెంకటన్న.తెలంగాణ రాష్ట్ర రైతాంగ సమితి అధ్యక్షుడు గోపాల్. తెలంగాణ రైతంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. సత్య రెడ్డి.తెలంగాణ రైతాంగ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి. నాగరాజు.టీవీవీ మాజీ నాయకులు మధు. సామాజిక కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న అదనపు కలెక్టర్



**గద్వాల డిసెంబర్ 24(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో వెలసిన ఆది శిలాక్షేత్రం శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్నారు. వారికి ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,ఆలయ ఈఓ సత్యాచంద్రారెడ్డి,అర్చకులు మధుసూదనా చారి,రవి, దిరేంద్రదాసులు ఘనంగా స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు, ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం స్వామి వారి శేష వస్త్రం చరిత్ర పుస్తకాన్ని బహుకరించి,తీర్థ ప్రసాదములు అందజేశారు.

## దగడపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటింటి సర్వే



**డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి)**

వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం దగడపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ మనీ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇంటింటి సర్వే లో భాగంగా ప్రతిరోజు ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఇంటింటి సర్వే చేయడం జరుగుతుంది. నిరుపేదల కల నెరవేరబోతుందని గ్రామ ప్రజలు ఎంతో సంతోషంతో ఉన్నారు . అలాగే మాకు వస్తుందో లేదో అని అసంతృప్తితో ఉన్నారని ఇల్లు కట్టుకున్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు లబ్ధి పొందే విధంగా ఉంటే మంచిగుండని కానీ ప్రస్తుత ప్రభుత్వం ఈ ఇంటింటి సర్వేతో ఇందిరమ్మ ఇల్లు మాకు వస్తుందో లేదో తెలియదు అని ప్రజలు అనుకుంటున్నారు. గ్రామ సెక్రెటరీ ని సర్వే ఎలా జరుగుతుంది అని రిపోర్టర్ ప్రశ్నించగా సర్వర్ ప్రాబ్లం చాలా తీవ్రస్థాయిలో ఉందని ఒక రోజులో 8 నుండి 10 మాత్రమే చేయగలుగుతున్నామని అన్నారు నిజమైన లబ్ధిదారులను గుర్తించి పై అధికారులకు సర్వే సమాచారం అందిస్తానని అన్నారు. సర్వే సమాచారం లో భాగంగా పారిశుద్ధ్య కార్మికుడు మహేష్ గ్రామ ప్రజలు ఉన్నారు.

# మంగనూరులోని ఎం.బి చర్చిలో చిన్నారులకు వస్త్రాల పంపిణీ



నాగర్ కర్నూల్, డిసెంబర్ 24 ప్రజా జ్యోతి

నాగర్ కర్నూల్ నియోజకవర్గం బిజినపల్లి మండల పరిధిలోని మంగనూరు గ్రామంలోని బెతెస్త గాసెల్ ఎంబి చర్చిలో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని,క్రీస్తు జన్మదిన సందర్భంగా మంగళవారం సంఘ వ్యవస్థాపకులు సి.పి.సైమన్ కుటుంబ సభ్యుల సహకారంతో 80 మంది చిన్నారులకు వస్త్రాలను పంపిణీ చేశారు.అదేవిధంగా ఈనెల 25న బుధవారం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని చర్చలో ఉదయం 10 గంటలకు సామూహిక ఆరాధన, గీతాలపన,జన్మదిన సందేశం,కేక్ కటింగ్,క్యాండిల్ సర్వీస్ కార్యకమాలను నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సి. జయరాజ్,నవీన్ పరుశురాం,రాము,గ్రేస్, వాయులేటమ్మ, దాయమని,రహేలమ్మ, చిన్నారులు పాల్గొన్నారు.

## బట్టల షాప్ ను ప్రారంభించిన సోమనాద్రి

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 24:



ఎర్రవల్లి మండలం సాసనుల్ గ్రామానికి చెందిన సి.రవి.ఎర్రవల్లి మండల కేంద్రంలో బట్టల షాప్ ను ఏర్పాటు చేసుకున్న అనంతరం బట్టలషాప్ ఓపెనింగ్ కి ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సోమనాద్రి ని ఆహ్వానించడంతో అట్టి కార్యక్రమంలో పాల్గొని సోమనాద్రి బట్టల షాప్ ను ప్రారంభించడం జరిగింది.అనంతరం రవి కి.శుభాకాంక్షలు తెలియజేశాడు.ఈ కార్యక్రమంలో చాకలి బీచుపల్లి,కాశేపోగు బీచుపల్లి జీ.వెంకటేశ్వరులు,టీ నడిపి ఎల్లప్ప.నరేష్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ప్రారంభమైన క్రిస్మస్ వేడుకలు

-వేడుకలకు ముస్తాబైన ఎంబి చర్చ్

నాగర్ కర్నూల్,డిసెంబర్ 24 ప్రజా జ్యోతి



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో క్రిస్మస్ వేడుకలు ప్రారంభమయ్యాయి . పట్టణంలోని ఎంబి చర్చ్ తో పాటు గృహాలను క్రైస్తవ సోదరులు విద్యుత్ దీపాలతో అలంకరించారు . అతి పురాతనమైన ఎంబి చర్చ్ క్రిస్మస్ వేడుకలకు సిద్ధమైంది,చర్చి ప్రాంగణంలో శాంతాక్లాస్,క్రిస్మస్ ట్రీ, విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయడంతో విద్యుత్ కాంతుల్లో చర్చి వెలిగిపోతోంది.చర్చిలో ప్రత్యేక ఆరాధనలకు తరలివచ్చే భక్తులకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

# మనుధర్మం పై యుద్ధం ప్రకటించిన పెరియర్

-డిబిఎఫ్ రాష్ట్రకార్యదర్శి దాసరి ఏగొండ స్వామి

రాయపోల్ డిసెంబరు 24 ప్రజా జ్యోతి :



పెద వర్గాల జివితాల బాగుకొసం మనుధర్మం పై యుద్దం ప్రకటించిన పెరియర్ రామస్వామి 51 వర్థంతిని మండల కేంద్రమైన గజ్వేల్ లో మంగళవారం అంబేద్కర్ విగ్రహం వద్ద డిబిఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి మాట్లాడుతూ పెరియార్ రామస్వామి నీతి నిజయితీ, సేవాభావం గల వ్యక్తి, బడుగుబలహీన వర్గాల కోసం పాటుపడిన మహానుభావుడు పెరియర్ రామస్వామి అని అన్నారు. మనువాదం పై యుద్దం ప్రకటించి బడుగుల జివితాల కొసం జివితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలకు గౌరవం లేకుండా కులం, మతం పేరుతో ఏళ్ల నుంచి అసమానతలకు కారణమైన మనువాద వ్యవస్థపై ఆత్మగౌరవ పోరాటం చేసిన వ్యక్తి రామస్వామి అన్నారు. బహుజన సమాజాన్ని కులాల పేరుతో విడదీసి, ఆత్మగౌరవం లేకుండా అవమాన పరిచిన మనువాదుల గుండెల్లో తుపాకీ తూటగా మారిన గొప్ప సంఘసంస్కర్త పెరియార్ రామస్వామి అని కొనియాడారు. పేదలకు ఆత్మగౌరవం దక్కినప్పుడే సమాజంలో అసమానతలు తొలగి అందరికీ సమాన హక్కులు ఉంటాయని చెప్పిన పెరియార్ రామస్వామి నేటి సమాజానికి ఆదర్శం అన్నారు. ప్రతీ ఒక్కరు పెరియార్ మార్గంలో నడిచి ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు సినియర్ దళిత నాయకులు జాలిగామ బాలనర్సయ్య,స్వామి,మంజీర దళిత సేవా సమితి జిల్లా అధ్యక్షుడు పి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక టీచర్ ఉండేలా విద్యాహక్కు చట్టంను సవరించాలి

-పి.ఎస్.టి.యు రాష్ట్ర కోశాధికారి

-పానుగంటి నర్సింహా చారి

చిన్నకోదూర్, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి):



నో డిటెన్షన్ విధానాన్ని రద్దు చేసిన విధంగా , సంఖ్యతో సంబంధం లేకుండా ప్రతి ప్రాథమిక పాఠశాలలో తరగతి ఒక టీచర్ . నునియమించేలా విద్యా హక్కు చట్టంలో సవరణలు తీసుకు రావాలని పి. ఎస్ .టి. యు రాష్ట్ర కోశాధికారి పానుగంటి నర్సింహచారి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము . ప్రస్తుతం విద్యా హక్కు చట్టం ప్రకారం 60 సంఖ్య . వరకుఇద్దరు , 90 వరకు ముగ్గురు, 120 వరకు నలుగురు . 150 సంఖ్య దాటితే 5గురు . ఉపాధ్యాయులు ఉండి , ఒక ప్రధానోపాధ్యాయుడు ఉండాలనే నిబంధన ఉన్నది . ఈ నిబంధనలు సవరిస్తూ సంఖ్యతో సంబంధం లేకుండా తరగతి ఒక ఉపాధ్యాయుడు ఉండి, ప్రతి ప్రాథమిక పాఠశాలకు .పి.ఎస్.హెచ్. ఎంపోసు ఉండేలా విద్యా హక్కు చట్టంలో మార్పులు తీసుకురావాలని కోరుతున్నామన్నారు.

## పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం



ప్రజా జ్యోతి, అక్బరుపేట/భూంపల్లి

అక్బరుపేట భూంపల్లి మండలంలోని జంగపల్లి గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం పశువులకు గర్భకోశ చికిత్సలు చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ మోహన్ లాల్ మాట్లాడుతూ, రైతులు వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సత్తార్, గోపాల మిత్రులు పరశురాములు,లక్ష్మణ్,వివి బాబూమియన్,ఓఎస్ ప్రవీణ్,గ్రామ మాజీ సర్పంచ్ కంచం యాదగిరి,పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రామకోటి సంస్థ ఆధ్వర్యంలో రామ, శివ లిఖిత యజ్ఞం

సిద్దిపేట ప్రజాజ్యోతి



మంగళవారం సిద్దిపేట పట్టణంలోని ప్రసన్నాంజనేయ దేవాలయంలో శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఆధ్వర్యంలో వందలాది భక్తులు పాల్గొని 108 రామ, శివ లిఖిత నామాలు లిఖించి అక్కడే రామకోటి రామరాజుకు అందజేశారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలనుండి నిర్విరామంగా చేస్తున్న ఆధ్యాత్మిక సేవను గుర్తించి ఈ అవకాశం ఇచ్చిందన్నారు. శాశ్వతమైనది భగన్నామం ఒకటే అన్నారు. గ్రామ, గ్రామాన ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. రామకోటి సంస్థ నుండి కోట్లాది లిఖిత సంఖ్యను శృంగేరి పీఠానికి అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు జ్ఞాపికను అందజేసి రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం శ్రీరామకోటి భక్త బృందం, ఆలయ ప్రతినిధులు శ్రీనివాసాచారి, చంద్రమౌళి, అర్చకులు వెంకటరమణచార్యులు పాల్గొన్నారు.

# అమిత్ షా దేశ దేశ ప్రజలకు వెంటనే క్షమాపణలు చెప్పాలి

**-బీఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ బోడపట్ల ఈశ్వర్**

**సిద్దిపేట ప్రజాజ్యోతి :**

బహుజన్ సమాజ్ పార్టీ  జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు కటికల ఓం ప్రకాష్ అధ్యక్షతన మంగళవారం ముస్తాబాద్ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు ఈనెల 17వ తారీఖున పార్లమెంటులో కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాత తత్వం దేశ ప్రజలందరికీ సమాన హక్కులు కల్పిస్తూ ప్రపంచంలోని అతిపెద్ద లిఖితపూర్వక రాజ్యాంగాన్ని రచించినటువంటి అంబేద్కర్ అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా దేశ ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలని కేంద్ర క్యాబినెట్ నుండి బర్తరఫ్ చేయాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు, దేశద్రోహం కేసు నమోదు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు ఉత్తరప్రదేశ్ మాజీ సిఎం మాయావతి ఆదేశాల మేరకు దేశవ్యాప్త పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలోని ముస్తాబాద్ చౌరస్తా నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ బోడపట్ల ఈశ్వర్ హాజరయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్  పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా నూ దేశ ప్రజలందరికీ క్షమాపణలు చెప్పాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు లేని పక్షంలో దీన్ని మరింత ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగంపల్లి యాదగిరి, జిల్లా ఇంచార్జ్ దేగల వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు కటికల ఓం ప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల మల్లేశం ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ఎనగందుల శంకర్, జిల్లా మహిళా కన్వీనర్ పులి నిరాజా,జిల్లా కార్యదర్శి కొండనుల నరేష్  ఇన్చార్జిలు పంగా బాబు, అసెంబ్లీ అధ్యక్షులు పుల్లూరు ఉమేశ్, రమణాకర్, వేల్పుల రాజు, పోతారం రాజు, కథా మహేష్, లింగం, కిరణ్, గజ్జల తిరుపతి, మైల తిరుపతి, శ్రీనివాస్, చంద్రం, నరేష్ అంజి తిరుపతి శంకర్, నాగరాజు,ఫ్ బద్దిరాజు , దబ్బర యాదగిరి, అనిల్ ముదిరాజ్, రాఘు ముదిరాజ్, యశ్వంత్ ముదిరాజ్, రాజు   బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకలకు చర్చిలు ముస్తాబు రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరణ

**-ఉమ్మడి మండలంలో క్రిస్మస్ సంబరాలు**

**రాయపోల్ ,డిసెంబర్ 24(ప్రజా జ్యోతి):**







క్రిస్మస్ వేడుకల సందర్భంగా రాయపోల్ మండలంలోని తిమ్మక్క పల్లి గ్రామంలో క్రిస్మస్ వేడుక సందర్భంగా ఘనంగా ఏర్పాట్లు చేసుకున్నారు శత్రువులను ప్రేమించు నిన్ను హింసించే వారి బాగు కోసం ప్రార్థించు దయ గుణం సత్యం పరస్పరం కలిసి ఉంటాయి. అలాగే ధర్మం, శాంతి ఒకదానికొకటి పెనవేసుకుని ఉంటాయి. ఇది క్రీస్తు ప్రపంచానికి దాటిన సత్యం, లోక రక్షకుడిగా కీర్తింప బడుతున్న యేసు జననం లోకానికి పర్వదినం. శాంతి, ప్రేమకి ప్రతీకగా నిలుస్తున్న క్రిస్మస్ పండగకు మండలంలోని చర్చిలకు కలర్ లతో పాటు లైట్లను ముస్తాబు చేస్తున్నారు . క్రైస్తవ సోదరులు ఆనందోత్సవాలతో పండగ జరుపుకునేందుకు సన్నద్ధం అవుతున్నారు. క్రిస్మస్ పండగ ప్రపంచానికే వేడుకు, విందులు, వినోదాలు, ఆదంబరాలు, ఆనందాల కలయిక. దీనిని వేడుకుగా మాత్రమే భావించకుండా క్రీస్తు జనంలో దాగిన మలను అవగాహన చేసుకోవాలని క్రైస్తవ పెద్దలు బోధిస్తున్నారు. క్రీస్తు జనంలో ఇమిడి ఉన్న పరిశుద్ధత, పవిత,ప్రేమ తగ్గింపు స్వభావం, కర్తవ్య నిర్వహణ లక్షణాలను ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని సూచిస్తున్నారు. నిన్ను వరి నీ పొరుగు వారిని ప్రేమించు అన్నదే క్రీస్తు బోధనల సారాంశం క్రైస్తవ పెద్దలు చెబుతున్నారు. పల్లెల్లో ఆధ్యాత్మిక పరిమళం మండలంలో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆధ్యాత్మిక శోభ వెల్లి వీరుస్తుంది. మండలంలోని మారుమూల గ్రామాలు మొదలుకొని అన్ని గ్రామాలలో నేడు 25న జరగనున్న క్రిస్మస్ పండగను నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఆదివారం 12 గంటల నుంచే చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేయడానికి సిద్ధం అవుతున్నారు. ఎక్కడ చూసినా చర్చిలను రంగురంగుల విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. చర్చి పాస్టర్లు క్రీస్తు బోధనలు వివరించడానికి సిద్ధంగా ఉన్నారు యేసయ్య జన్మ విశేషాలతో కూడిన శుభ సందేశం తో పునీతులు కావాలని క్రైస్తవులు ఎదురుచుస్తున్నారు. దేవుని ప్రేమ అజరామరం. భూప్రపంచంలోని ప్రతి మతంలో కొన్ని విశ్వాసాలు ఉంటాయి. నీకు మంచి జరుగుతుంది. నువ్వు కోరుకున్నది నీకు దక్కుతుంది. లేదా మోక్షం లభిస్తుంది. కానీ క్రైస్తవత్వంలో   దానికి తగ్గ ఫలితం అనుభవించాలి. చేసిన ప్రతి తప్పుకు పరిహారం భరించాలి. పాపం మనేది క్యాన్సర్ లాంటి దానంతట అది అది పోదు, దానిని సవరించాలి అంటేపాపం చేసిన ప్రతి వ్యక్తి ఏ చిన్న తప్పు  చేయకుండా తమంతట తాముగా మంచికి ప్రతిరూపంగా నిలిచే వ్యక్తులు ఉంటారా అది అసంభవం గనక ప్రదరి ప్రాణాలకు బదులుగా క్రీస్తు తన ఒక్కడి ప్రాణాలను పణంగా పెట్టాడు. యహూచాకు న్యాయం కావాలి. అది జపా లోకంలో చైనా, పరలోకంలో నైనా అందు కోసం హెచ్చుతగ్గులు అనుసరించదు

# గౌడ జన హక్కుల పోరాట సమితి



**కొమురవెల్లి,డిసెంబర్ 24,(ప్రజాజ్యోతి)**

మోకు దెబ్బ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పచ్చిమట్ల స్వామి గౌడ్ ఆధ్వర్యంలో కర్ణంపల్లి ఎల్లమ్మ టెంపుల్ వద్ద జిల్లా సభలు నిర్వహించారు వివిధ మండలాలలో మండల కమిటీ వేయడం జరిగింది గజ్వేల్ మండల అధ్యక్షునిగా భరత్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ప్రధాన కార్యదర్శిగా  రాజా గౌడ్ మిరు దొడ్డి మండల అధ్యక్షుడిగా భూపతి గౌడ్ వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ గౌడ కులస్తుల సమస్యలపై ప్రతినిత్యం పోరాడాలని తెలియజేయడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు సేఫ్టీ మొగ్గలు ఇస్తానని ఇవ్వలేదు అలాగే చనిపోయిన వారికి ఎక్స్గ్రేషన్ 10 లక్షలు చేయమని మేము డిమాండ్ చేస్తున్నాం గీతా కరుకులందరికీ 50 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికునికి పింఛన్ 5000 ఇవ్వాలని ప్రభుత్వానికి కోరుతున్న గీత కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేస్తూ 5000 కోట్లు కార్పొరేషన్ ఇవ్వాలని కోరుతున్నాం కోకాపేటలో కడుతున్న గౌడ భవనాన్ని వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వానికి కోరుతున్నాం  జరుగుతుంది  గౌడ్ల కోసం ప్రతి మోకు దెబ్బ నాయకులు పనిచేయాలని అన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వారు రావుల సిద్ధం గౌడ్ జాతీయ సెక్రెటరీ జనరల్ జాతీయ ప్రధాన కార్యదర్శి బాలరాజ్ గౌడ్ జాతీయ ఉపాధ్యక్షులు ముత్యం నరసింహులు గౌడ్ కోశాధికారి బాలేశం గౌడ్ మెదక్ జిల్లా అధ్యక్షులు మల్లేశం గౌడ్ భూపతి గౌడ్ రవీందర్ గౌడ్ కిషన్ గౌడ్ రాజు గౌడ్ నర్సింలు గౌడ్ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ రేఖ గౌడ్ మెదక్ జిల్లా అధ్యక్షులు మహిళా సంఘం నాగమణి గౌడ్ గీత కార్మికులు  పాల్గొన్నారు

# జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

**-మాజీ మంత్రి ఎమ్మెల్యే హరిష్ రావు**

**సిద్దిపేట ప్రజాజ్యోతి**



:జిల్లా ప్రజలకు, క్రైస్తవ సోదర, సోదరీమణులకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమా భావాన్ని, సేవాతత్పరతను , క్షమా గుణాన్నీ బోధించిన క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు అని పేర్కొన్నారు. పర్వదినం క్రిస్టియన్ సోదరుల అందరికి శుభం చేకూరాలని అ ఏసు ప్రభును ప్రార్థించారు. కుటుంబ సమేతంగా సుఖసంతోషాలతో క్రిస్మస్ వేడుక జరుపుకోవాలని ఆకాంక్షించారు. యేసు క్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరికీ లభించాలని, అందరూ సంతోషంగా జీవించాలని ప్రార్థించారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని



సిద్దిపేట ప్రజాజ్యోతి

:సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని గత 15 రోజులుగా సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు టిపిటిఎఫ్ సిద్దిపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి మెమోరాండం సమర్పించారు ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి రాజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ లు మాట్లాడుతూ విద్యారంగంలో క్రియాశీలకపాత్ర పోషిస్తున్న కెజిబివి, యుఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగుల మరియు ట్రైబల్ వెల్ఫేర్ సి ఆర్టిల న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని కోరుచూ గత 15 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఎలాంటి చొరవ చూపడం లేదు. అందువల్ల వారి సమ్మెకు మద్దతుగా టిపిటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కౌన్సిలర్ రాజులు, ఉపాధ్యక్షులు అజీజ్,ప్రభాకర్, కార్యదర్శి శ్రీనివాస్, పూర్వ రాష్ట్ర కార్యదర్శి కనకయ్య, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బాలకిషన్, ప్రధాన కార్యదర్శి నవీన్,కృష్ణవేణి,పద్మ,స్వప్న,తదితరులు పాల్గొన్నారు

# మల్లన్న కళ్యాణానికి ఏర్పాట్లు పూర్తి చేయాలి

-జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి

కొమురవెల్లి, డిసెంబర్ 24,(ప్రజాజ్యోతి)



కొమురవెల్లి మల్లన్న కళ్యాణం సమీపిస్తున్న ఏర్పాట్లు మాత్రం నామమాత్రంగా కొనసాగుతున్నాయని వెంటనే ఏర్పాట్లు పూర్తి చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి తాడూరి రవీందర్ తో కలిసి ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 29న నిర్వహించే మల్లన్న కళ్యాణం కొరకు ఏర్పాట్లు నత్త నడకన సాగుతున్నాయని, ఆలయ అధికారులు ఏర్పాట్లు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్ కొమురవెల్లి కి వచ్చిన సందర్భంలో 25 తేదీ నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించిన స్థానిక అధికారులు పట్టించుకోవడంలేదని తెలిపారు. కళ్యాణానికి వచ్చే భక్తుల కొరకు పార్కింగ్ సౌకర్యం, త్రాగునీరు, పరిసరాలను పరిశుభ్రం చేయడం, లాంటి సౌకర్యాలు వెంటనే పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భక్తుల నుంచి వచ్చే ఆదాయం మీద ఉన్న శ్రద్ధ వాళ్లకు కల్పించే ఏర్పాట్లపై లేదని ఆలయ అధికారులను విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తేలు ఇస్తారి, సార్ల యాదయ్య, తాడురి భరత్ కుమార్, దయానంద్, తదితరులు పాల్గొన్నారు

# క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్

సిద్దిపేట ప్రజాజ్యోతి :



క్రిస్మస్ పండగ శాంతి ,ప్రేమ , సౌభ్రాతృత్వం మానవత్వం చాటే పవిత్రమైన పండగ అని ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు విరజిల్లుతూ సంతోషం, శాంతి నింపాలని మంత్రి పొన్నం ప్రభాకర్ క్రైస్తవ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు బోధనలు ఆచరణీయమని చెప్పారు. శాంతి సందేశం కోసం దైవ దూతగా వచ్చి ఏసుక్రీస్తు మానవాళి కోసం రక్తం చిందించారని తెలిపారు. ఆయన బోధనలు కేవలం ఏదో ఒక మతానికి మాత్రమే సంబంధించినవి కావని, యావత్తు మానవాళికి మేలు చేసేవని అన్నారు. ప్రేమకు, అభిమానానికి, సహనానికి, దయా, కరుణకు మూర్తీభవించిన రూపమే జీసస్ అని అన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశం ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

జహీరాబాద్, డిసెంబర్ 24( ప్రజా జ్యోతి న్యూస్ )



ఝరాసంగం మండలం మచునూర్ గ్రామ శివారుల్లో అధ్యక్షులు వెంకటేశం వ్యవ సాయ పొలంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సెమీ క్రిస్మస్ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన పెన్ గన్ న్యూస్ ఎడిటర్ రాయికోటి నర్సిములు విచ్చేసి మాట్లాడుతూ లోక రక్షకుడు ఏసు ప్రభువు పుట్టిన రోజు వేడుకలకు ప్రజలందరూ సిద్ధంగా ఉండాలని కొని యాడారు. అనంతరం కేక్ కటింగ్ చేశారు. క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యఅతిథులకు బిఆర్ ఎస్ అధ్యక్షులు వెంకటేశం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంఘ కాపరి టి రాజు గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు రాములు పాసర్ల రాములు మాజీ సమీదాస్ వినయ్ కుమార్, రాము, సునీల్ వార్డు సభ్యులు తులజారామ్, సంజీవ్, రాజరత్నం దేవిపుత్ర దయానంద్ ఆంధ్రయ్య గ్రామస్తులు మాణిక్ రావు, షాలోమ్, కిష్టప్ప రత్నయ్య వై రాజ్ కుమార్ గ్రామ పెద్దలు బాలన్న బస్వరాజ్ క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ మత్తుపదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

-బేగంపేట ఎస్ఐ మహిపాల్ రెడ్డి.



రాయపోల్ డిసెంబర్ 24 ప్రజా జ్యోతి

సిద్దిపేట జిల్లాను డ్రగ్స్ గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి యువత ప్రజలు సహకరించాలని బేగంపేట ఎస్సై మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం రాయపోల్ మండలం బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని కిరాణ షాప్ లలో నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా తల్లిదండ్రులు శ్రద్ధవహించాలన్నారు. నిషేధిత మత్తు పదార్థాలను యువత ఎక్కడైనా వాడుతున్నట్లు తెలిస్తే సమాచారం అందించాలన్నారు. డ్రగ్స్, గంజాయి, ఇతర మత్తు పదార్థాలు కలిసిన చాక్లెట్స్ ఎవరైనా కలిగి ఉన్న అక్రమంగా రవాణా చేసిన, వాటిని విక్రయించిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మాశెట్టి నరేష్, సిల్వేరి ఆంజనేయులు కిరాణా షాపుల్లో గుట్కా, అంబర్ ప్యాకెట్స్, మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ప్రేమ్, నార్కోటిక్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తొలి ఏడాదిలోనే

# 750 కోట్ల రూపాయలతో మెదక్ నియోజక వర్గానికి నిధులు

- ముఖ్యమంత్రి హోదాలో ఏడుపాయలకు రావడం ఇదే తొలిసారి
- గత పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో నియోజక వర్గానికి తీరని అన్యాయం
- మొసలికన్నీరుకార్చి నియోజక వర్గ ప్రజలను మోసం చేసింది బిఆర్ఎస్ పార్టీయే
- మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్

మెదక్ ప్రతినిధి ( ప్రజాజ్యోతి )



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే మెదక్ నియజక వర్గానికి 750 కోట్ల రూపాయల నిధులు తీసుకురావడం జరిగిందని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అదే విధంగా ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి మెదక్ నియోజక వర్గంలోని ఏడుపాయల దుర్గమ్మ దేవాలయాని దర్శించుకోవడం చరిత్రలో మొదటిసారి అని ఆయన గుర్తుచేశారు. గత పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో నియోజక వర్గానికి తీరని అన్యాయం జరిగిందని ఆయన విమర్శించారు. అంతే కాకుండా మెదక్ జిల్లాలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో నియోజక వర్గ ప్రజలకు ఒరగబెట్టింది ఏమిలేదని ఆయ విమర్శించారు. అంతే కాకుండా గత ప్రభుత్వంలో మొసలికన్నీరు కార్చి ఇక్కడి ప్రజలకు తీరని అన్యాయం చేశారని ఆయన గుర్తుచేశారు. పాపన్నపేట మండలంకు 35 కోట్లు మంజూరు...! మెదక్ నియోజక వర్గంలోని పాపన్నపేట మండలంకు డివైడర్ లు మరియు బటర్ ఫ్లై లైట్స్ తో పాటు ఏడుపాయల్లో రూప్ ఏర్పాటుకు ప్రభుత్వం జి.ఓ. నెం. 810, తేది. 24.12.2024 నాడు 35 కోట్ల రూపాయలు పంచాయితీ రాజ్ శాఖ కు నిధులు విడుదల అయ్యాయని నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# షీరోస్ ధీరవనితలు - స్ఫూర్తి కాంతులు

**-గొప్ప పుస్తకని రచించిన డాక్టర్ జాస్తి శివరామకృష్ణ**



జహీరాబాద్, డిసెంబర్ 24( ప్రజా జ్యోతి న్యూస్ )

షీరోస్ ధీరవనితలు – స్ఫూర్తి కాంతులు డాక్టర్ జాస్తి శివరామకృష్ణ రచించిన ఒక గొప్ప పుస్తకం డిసెంబర్ 22, 2024 ఆక్స్ఫర్డ్ గ్రామర్ స్కూల్ హిమాయత్ నగర్, హైదరాబాద్ లో కార్యక్రమం జరిగింది. షీరోస్ అనే పుస్తకాన్ని ఇంగ్లీషులో ప్రచురించారు. మళ్లీ ఆ పుస్త కాన్ని తెలుగులోకి అనువదించడం జరిగింది .షీరోస్ అనే పుస్తకంలో 256 మహిళలు గురించి మరియు వాళ్ళ విజయాల గురించి వారు చేసిన మంచి పనుల గురించి రాయడం జరిగింది. ఆ పుస్తకం చదివిన ప్రతి ఆడపిల్ల స్ఫూర్తిని నింపుకొని రాబోయే కాలంలో ప్రతి మహిళ ఎంతో ఉన్నత స్థానాలను చేరుకోవాలని వారి యొక్క ఉద్దేశం. డిసెంబర్ 22, 2024రోజున మొత్తం 346 విద్యార్థినులు 256 ప్రతి ఒక్క స్త్రీ గురించి మరియు వారి యొక్క గొప్పతనం గురించి వారి యొక్క వేషధారణలో వారి యొక్క గొప్పతనం గురించి చెప్పడం జరిగింది. అందులో డాక్టర్ ఆర్ ఎల్ ఆర్ పాఠశాల విద్యార్థినిలు పాల్గొనడం జరిగింది .346 విద్యార్థినిల్లో 48 మంది విద్యార్థినిలు విజేతలుగా నిలిచారు. ప్రచోదన – చంద్రు, ఆయేషా – ప్రకాశి తోమర్, స్నేహలత – చిట్యాల ఐలమ్మ , రాగ మనోజ్ఞ-చిందు ఎల్లమ్మ, ప్రణతి – కోకా కోల మైలమ్మ, షేక్ ఆయేషా – కొర్నేలియా స్వరాబ్జి, స్రవంతి – సిబి ముత్తమ్మ, సాయి లక్ష్మి – చంతల బాలంగర్ వేషధారణలో వారి యొక్క గొప్పతనం తెలిపారు. అందులో ప్రచోదన, ఆయేషా, స్నేహలత విజేతలుగా నిలిచారు. ఆ ధీరవనితల స్ఫూర్తి కాంతులు వారి యొక్క విజయాన్ని తెలుసుకొని ప్రతి ఒక్క ఆడపిల్ల వారి జీవితంలో విజయాన్ని పొందాలనేది వారి యొక్క ఉద్దేశం. ప్రచోదన తండ్రి హరికిషన్ ఝరాసంగం గ్రామ నివాసిని గెలుపొందిన సందర్భంగా అహర్నిశలు కృషి చేసిన డాక్టర్ ఆర్ ఎల్ ఆర్ చైర్మన్ రామలింగ లక్ష్మారెడ్డి ప్రిన్సిపాల్ కవిత ఉపాధ్యాయులు ఫ్లోరెన్స్ మరియు శ్రీదేవి శుభాకాంక్షలు తెలియజేశారు.

---

# సీఎం పర్యటనకు భారీ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన



**-మల్టీ జోన్ ఐజి , జిల్లా ఎస్పీ**

మెదక్ ప్రతినిధి ( ప్రజాజ్యోతి )ం

రాష్ట్ర ముఖ్య మంత్రి పర్యటన సందర్భంగా బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించిన మల్టీ జోన్ %×% ఐజి . చంద్ర శేఖర్ రెడ్డి మరియు జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి జిల్లా కు విచ్చేస్తున్న ప్రముఖుల పర్యటనకు, క్రిస్మస్ వేడుకలకు 1000 మందితో పటిష్టమైన బందోబస్తు విధులు

క్రిస్మస్ జాతర పై కమాండ్ కంట్రోల్ సి.సి. కెమెరాల ద్వారా నిఘా సమాచారం కోసం ప్రత్యేక పోలిస్ కంట్రోల్ రూమ్ ల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఈ నెల 25 వ తేదీన మెదక్ జిల్లా ఏడుపాయల మరియు ప్రపంచ ప్రసిద్ధి సి.ఎస్.ఐ. చర్చ్ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా విచ్చేస్తున్న రాష్ట్ర గౌరవ ముఖ్య మంత్రివర్యులు ఎ. రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా మల్టీ జోన్ %×% ఐజి శ్రీ. చంద్ర శేఖర్ రెడ్డి పరిశీలించి రాష్ట్ర గౌరవ ముఖ్య మంత్రివర్యులు .ఎ. రేవంత్ రెడ్డి పర్యటన కోసం తీసుకోవాల్సిన పటిష్ట బందోబస్త్ చర్యలపై పోలీస్ అధికారులకు,సిబ్బందికి పలు సూచనలు చేశారు . ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ ఈ నెల 25 వ తేదీన మెదక్ జిల్లా ఎడుపాయల మరియు ప్రపంచ ప్రసిద్ధి సి.ఎస్.ఐ. చర్చ్ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు ఎ. రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్నీ జాగ్రత్త చర్యలు తీసుకున్నామని అదేవిదంగా వాహనాల పార్కింగ్ గురించి, ట్రాఫిక్ నియంత్రణ గురించి పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర గౌరవ ముఖ్య మంత్రివర్యులు శ్రీ.ఎ. రేవంత్ రెడ్డి గారు మొదటగా ఎడపాయల వన దుర్గా అమ్మవారిని దర్శించుకుని అక్కడ చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి అక్కడి నుండి ఆసియా ఖండం లోనే అతి పెద్దదైన క్రైస్తవ దేవాలయానికి విచ్చేసి అక్కడ ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం అక్కడ చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి అక్కడి నుండి జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయానికి వచ్చి ఇక్కడి నుండి హైదరాబాద్ కి వెళ్లనున్న నేపద్యంలో ఎలాంటి అవాచనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బందిని సెక్టార్ లుగా ఏర్పాటు చేసి జిల్లా ఎస్.పి. పర్యవేక్షణలో దాదాపు 1000 మందితో పటిష్టమైన బందోబస్తు విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ బందోబస్త్ ను కమాండ్ కంట్రోల్ సి.సి. కెమెరాల ద్వారా నిఘా ఏర్పాటు చేశామన్నారు. జాతరకు వచ్చే భక్తులు తమ యొక్క వాహనాలను ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేయకుండా పార్కింగ్ కోసం కేటాయించిన స్థలాల్లోనే తమ వాహనాలను నిలుపుకోవాలని తెలిపినారు. తమ వెంట తీసుకోని వచ్చే వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలని, అపరిచితులను నమ్మి తమ యొక్క వస్తువులను ఇవ్వరాదని అన్నారు. జాతరలో ఎవరైనా చిన్న పిల్లలు తప్పిపోయినట్లయితే చర్చ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పోలిస్ కంట్రోల్ రూమ్ లో వారి వివరాలు తెలిపాలని, అనుమానితంగా వుండే వస్తువులు, వ్యక్తులు పరిసర ప్రాంతాల్లో కనిపిస్తే వెంటనే పోలిస్ కంట్రోల్ రూమ్ లో తెలపాలని అన్నారు. జాతరలో భద్రతలో భాగంగా బి.డి.టీం, డాగ్ స్వాడ్ లను ఏర్పాటు చేయడం జరిగినదని, భద్రతలో విషయంలో ఎలాంటి రాజీపడకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని, భద్రత విషయంలో ప్రజలు పోలిసు వారికి సహకరించాలని కోరారు. క్రిస్మస్ వేడుకలకు చర్చి సందర్శించే భక్తులు సుఖ సంతోషాలతో పండుగను జరుపుకోవాలని, సామాజిక దూరం పాటించాలని, జిల్లా ప్రజలకు ఎస్.పి. క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా మరియు నిజామాబాద్, కామారెడ్డి,సిద్దిపేట కరీంనగర్, రామగుండం, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, నిర్మల్ జిల్లాల సిబ్బంది ఉన్నారు.



---

# ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలి

**ఏడుపాయాలలో ముఖ్య మంత్రి పర్యటన**



మెదక్ (ప్రజాజ్యోతి )

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ంమంగళవారం ఏడుపాయల్లో ముఖ్యమంత్రి పర్యట ఏర్పాట్లను పరిశీలిస్తూ ఏలాంటి లోటుపాటు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణ చేసి బార్కెడ్లు ఏర్పాటు చేయాలన్నారు. హెలిపాడ్ దిగే ప్రదేశాన్ని పరిశీలించారు. ఏడుపాయలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు.ముఖ్యమంత్రి ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12:40 గంటలవరకు మెదక్ పర్యటన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, అధికారుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అప్పులు తీర్చలేక...ఆత్మహత్య

నర్సాపూర్(ప్రజాజ్యోతి)

చేసిన అప్పులు తీర్చలేక జీవితంపై విరక్తి చెంది యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన నర్సాపూర్ లో చోటుచేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం మండల పరిధిలోని అర్జుతాండ కి చెందిన హలవత్ రెడ్డి (30) అతని వైద్య ఖర్చులకోసం దాదాపు 5 లక్షలు అప్పు చేసాడు. చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక మనోవేదనకు గురై సోమవారం రాత్రి సమయంలో నర్సాపూర్ లోని రాయరావు చెరువు సమీపంలోని చెట్టుకి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు.మృతుడి భార్య బుజ్జి ఫిర్యాదు మేరకు నర్సాపూర్ ఎస్సై శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మణికంఠుని దర్శనానికి వెళ్లిన స్వాములు

కొల్చారం ప్రజాజ్యోతి డిసెంబర్ 24:



అయ్యప్పని దర్శనం ఎంతో పుణ్యఫలం అంటూ అయ్యప్ప నామస్మరణతో 40 రోజులపాటు అయ్యప్ప స్వామి దీక్ష భూ నీ ప్రతినిత్యం అయ్యప్ప నామస్మరణ చేస్తూ పూజలు నిర్వహించి పొద్దు పొద్దున నే చలినీల స్నానాలు ఆచరించి పూజలు నిర్వహించి ఒక పూట భోజనం సాయంత్రం అల్పాహారం ఆరగించి అయ్యప్ప నీవే దిక్కు అంటూ అయ్యప్ప నామస్మరణ చేస్తూ అయ్యప్ప పాటలు పాడుతూ పడిపూజ పూజలు చేసిన స్వాములు దీక్ష భూ నీ 40 రోజులు పూర్తి కావడంతో మంగళవారం నాడు ఏడుపాయల వన దుర్గ మాత సన్నిధిలో రాజు పంతులు గురుస్వామి చేతుల మీదుగా ఇరుముడి కట్టుకొని అయ్యప్ప స్వామి కొండకు బయలుదేరారు అయ్యప్ప స్వాములు నాయిని వెంకట్ గౌడ్ (గజిని) బాలయ్య, శివకుమార్ గౌడ్, పొట్లూరి అనిల్, గోపాల్, రమేష్, కన్నె స్వామి అనిరుద్ గౌడ్, సివిల్ భక్తులు మహేష్ గౌడ్, దన్ రాజ్, కొమ్ముల రాజా గౌడ్, తిమ్మక్కపల్లి నర్సింలు, తదితర భక్తులు అయ్యప్ప స్వామి దర్శనానికి తరలి వెళ్లారు.

# బీచుపల్లి రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలి





**బీచుపల్లి హాస్టల్ నుండి విద్యార్థులు గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర**

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 24:** జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం బీచుపల్లి రెసిడెన్షియల్ పాఠశాల నుండి గద్వాల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు విద్యార్థులు 17 కిలోమీటర్లు పాదయాత్రను మంగళవారం చేపట్టడం జరిగింది.విద్యార్థులు పాదయాత్ర విషయంపై రిపోర్టర్లు వివరణ కోరగా విద్యార్థులు తెలిపినటువంటి విషయాలలో మా పాఠశాల ప్రిన్సిపాల్ విద్యాపరంగా ఉన్న సీట్లనుఅమ్ముకుంటూ విద్యార్థుల పట్ల అకారణంగా కొడుతూ,దూషిస్తున్నాడనితీవ్ర భయభ్రాంతులకు గురి చేస్తూ ఇబ్బందులు చేస్తున్నాడని,ఐదవ తరగతి,ఆరో తరగతి పిల్లలను రాత్రిపూట భయంకరంగా కొడుతుంటాడని,బాత్రూమ్స్ సరిగా లేవని,పిల్లలు బాత్రూమ్స్ బయటికి వెళ్లిపోతే మీరు ఎందుకు బయటికి పోయారు అని అకారణంగా కొడుతుంటాడు.మెనూ కూడా సరిగా పెట్టడం లేదు.ప్రభుత్వం కాస్మోటిక్ చార్జెస్ పెంచితే,మాకు మాత్రం పాత కాస్మోటిక్ ప్రకారంగా ఇస్తున్నట్లు తెలిపారు.మరియు పిల్లలను కొట్టడమే కాకుండా నోటికి వచ్చినట్టు పిల్లలను బూతులు తిట్టడం జరుగుతుంది.మమ్ములనే కొట్టి మళ్ళీ మమ్ములనే భయపడిస్తూ టి.సి.ఇచ్చి పంపడంజరుగుతుందనిడబ్బులకు కక్కుతి పడి,ఏ క్లాస్ లో అయితే పిల్లలకు టి.సి.ఇచ్చి పంపించినాడో ఆపిల్లల ప్లేస్ లో ఇతరులతో డబ్బులు తీసుకొని జాయిన్ చేసుకోవడం జరుగుతుంది.ప్రిన్సిపాల్ స్టిట్టు అనడమే కానీ,స్టడీ సరిగా లేదు,ఏమి సౌకర్యాలు లేవు.కలెక్టర్ గత పది రోజుల క్రితం మీహాస్టల్లోనే బసచేశాడు.అప్పుడు మీరు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళలేదా అని విలేకర్లుప్రశ్నించగా,మేము ఆరోజు చెప్పాలని ప్రయత్నించగా మాప్రిన్సిపాల్ మమ్ములను భయపెట్టినందుకు సమస్యలను చెప్పలేకపోయాము ఏవైనా సమస్యలు చెప్తే చిన్న చిన్నవి చెప్పండి ఇంకా వేరే సమస్యలు ఏమి చెప్పొద్దండి అని మమ్మల్ని భయపెట్టడం జరిగింది.అందుకు మేము భయపడి చెప్పలేకపోయాము.ప్రిన్సిపాల్ పిల్లల విషయంలో ఏదో ఒకటి తప్పు దొరికించుకొని ఇష్టం వచ్చినట్టు కొట్టడం జరుగుతుంది.ఆ దెబ్బలు కొట్టడమే కాకుండా ఇష్టం వచ్చినట్టుగా బూతులు తిడుతుంటాడు.ఈ ప్రిన్సిపాల్ ఎక్కడ విధులలో ఉన్నా అక్కడ విద్యార్థుల పట్ల ఇష్టం వచ్చినట్టుగా ప్రవర్తించడంతో రెండు మూడు సార్లు సస్పెండ్ కూడా అయ్యాడు ఇప్పుడు మళ్లీ మాదగ్గర కూడా అలాగనే మా పట్ల అసభ్యకరమైనటువంటి మాటలు మాట్లాడుతూ,మమ్ములను ఇష్టమొచ్చినట్టు కొడుతూ ఉండడంతో అందుకు మేము పాదయాత్రగా బయలుదేరి జిల్లా కలెక్టర్ కార్యాలయంకు చేరుకొని ప్రిన్సిపల్ ని సస్పెండ్ చేసేంత వరకు తమ పోరాటం కొనసాగిస్తామని విద్యార్థులు తమగోడు విలేకరుల ముందు చెప్పుకున్నారు.

# మహాకుంభ్ గ్రామ్ కు స్వాగతించడానికి సిద్ధంగా ఉన్న ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ లిమిటెడ్

**ఐ.ఆర్.సి.టి.సి. టెంట్ సిటీ, ప్రయాగ్‌రాజ్.**





భారతీయ రైల్వే ఆధ్వర్యంలో నున్న ప్రొఫెషనల్ ప్రయాణం, పర్యాటకాన్ని మరియు ఆతిథ్యాన్ని అందించే మరియు షెడ్యూల్ '%ూ%' లో పొందుపరిచిన మినీరత్న పి.ఎస్.యూ అయిన ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ లిమిటెడ్ (ఐ.ఆర్.సి.టి.సి) ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభ్ గ్రామ్ %-% ఐ.ఆర్.సి.టి.సి టెంట్ సిటీకి యాత్రికులను స్వాగతించడానికి సిద్ధంగా ఉంది .

ఈ కుంభ్ గ్రామ్ నైనిలోని ఆరైల్ రోడ్, సెక్టార్-25 వద్ద త్రివేణి సంగమం నుండి కేవలం 3.5 కిలోమీటర్ల దూరంలో ఉండి స్నాన ఘాట్‌లు మరియు ఇతర పర్యాటక ప్రదేశాలకు సులువైన ప్రవేశాన్ని అందిస్తుంది. కుంభ్ గ్రామ్ అనేది పర్యాటకుల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన అత్యాధునిక వసతి సౌకర్యం మరియు ఇది అన్ని ఆధునిక సౌకర్యాలతో కూడి ఉంది. టెంట్ సిటీ త్రివేణి ఘాట్‌కు దగ్గరలో ఉండటం వలన పుణ్య స్నానాలను చేసేందుకు అతిథులకు అనుకూలంగా ఉంటుంది. ఆకర్షణీయమైన ధరలతో సూపర్ డీలక్స్ టెంట్లు మరియు విల్లా టెంట్లు , శుభ్రమైన బాత్‌రూమ్‌లు , వేడి/చల్లటి నీటి సౌకర్యాలు, రోజంతా అతిథులకు అందుబాటులో ఉండే సిబ్బంది, రూమ్ బ్లోవర్, బెడ్ లినెన్, టవల్స్ మరియు టాయిలెట్‌లు మొదలైన సౌకర్యాలు మరియు భోజనాల వసతితో సహ అన్ని రకాల ఏర్పాట్లు చేయబడుతాయి. విల్లా టెంట్ల అతిథులకు ప్రత్యేకంగా హాయిగా కూర్చునే ప్రదేశం మరియు టి. వి వీక్షణ సౌకర్యం అందిస్తారు . అతిథుల భద్రతకై సి.సి.టి.వీ.నిఘా ఏర్పాటుచేయబడింది. మహా కుంభ్ గ్రామ్‌లో ప్రథమ చికిత్స సౌకర్యాలు మరియు ఇరవై నాలుగు గంటలు అత్యవసర సహాయ శిబిరాలు ఏర్పాటుచేయబడినాయి.

ఐ.ఆర్.సి.టి.సి www.irctctourism.com/mahakumbhgram% వెబ్‌సైట్ లో కుంభ్ గ్రామ్ టెంట్ సిటీ కోసం బుకింగ్‌లను ప్రారంభించింది. ఐ.ఆర్.సి.టి.సి టికెటింగ్ వెబ్‌సైట్ %ఢఢ.ఱతీష్ఎ.ఎశీ.ఱఅ% లో బ్యానర్‌ల ద్వారా అలాగే పుష్ నోటిఫికేషన్‌లు మరియు మెయిల్‌ల ద్వారా తన వినియోగదార్ల బేస్‌కు మహాకుంభ్ గ్రామ్ - ఐ.ఆర్.సి.టి.సి టెంట్ సిటీని కూడా ప్రమోట్ చేస్తోంది. టూరిజం మంత్రిత్వ శాఖ మరియు యుపి టూరిజం వెబ్‌సైట్లలో కూడా టెంట్ సిటీ లభ్యత పై సమాచారం అందిస్తుంది.



# బ్యాంకుల పనితీరును సమీక్షించేందుకు రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ

సెప్టెంబరు 2024తో ముగిసిన త్రైమాసికంలో తెలంగాణ రాష్ట్రంలోని బ్యాంకుల పనితీరును సమీక్షించేందుకు రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (%బాదీజ%), తెలంగాణ తన 43వ త్రైమాసిక సమీక్ష సమావేశాన్ని ఈరోజు అంటే 23.12.2024న హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజా భవన్‌లో ఏర్పాటు చేసింది. సమావేశానికి హాజరయ్యారు:

1. %Sri Bhatti Vikramarka Mallu garu, Hon'ble Deputy Chief Minister & Minister for Finance & Planning, Energy, Telangana State

%2. శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు, గౌరవనీయులైన వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, మరియు చేనేత %&% జౌళి శాఖ, తెలంగాణ రాష్ట్రం

3. శ్రీ కె రామకృష్ణారావు, %IAS%, స్పెషల్ చీఫ్ సెక్రటరీ (ఆర్థిక), ప్రభుత్వం. తెలంగాణకు చెందిన

4. శ్రీ డా. బి గోపి, %IAS%, డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్, తెలంగాణ ప్రభుత్వం

5. శ్రీ కమల్ ప్రసాద్ పట్నాయక్, రీజనల్ డైరెక్టర్, %RBI%, హైదరాబాద్

6. శ్రీ ఉదయ్ భాస్కర్, %CGM%, నాబార్డ్, హైదరాబాద్

7. శ్రీ రాజేష్ కుమార్, %CGM, SBI%, హైదరాబాద్ సర్కిల్

8. శ్రీ ప్రకాష్ చంద్ర బారోర్, %GM, SBI &% కన్వీనర్, %SLBC%, తెలంగాణ

తెలంగాణ ప్రభుత్వం, భారత ప్రభుత్వం యొక్క లైన్ డిపార్ట్‌మెంట్‌ల నుండి సీనియర్ అధికారులు, ఎగ్జిక్యూటివ్‌లు

ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రైవేట్ రంగ బ్యాంకులు, %RRB%లు, %SFB%లు, చెల్లింపుల బ్యాంకులు, వివిధ సంస్థల ప్రతినిధులు ఫెడరేషన్ ఆఫ్ అగ్రికల్చర్ మరియు %MSME% మొదలైనవి,

శ్రీ రాజేష్ కుమార్, %CGM, SBI%, హైదరాబాద్ సర్కిల్ సెప్టెంబర్ 2024 త్రైమాసికంలో తెలంగాణలోని బ్యాంకుల పనితీరును ఈ క్రింది విధంగా అందించారు:

? బ్యాంకుల మొత్తం డిపాజిట్లు రూ. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 23,312 కోట్లు మరియు మొత్తం డిపాజిట్లు రూ.8,03,265 కోట్లుగా ఉన్నాయి.

? బ్యాంకుల మొత్తం అడ్వాన్సులు రూ. 42,800 కోట్లు మరియు అన్ని బ్యాంకుల అడ్వాన్సులు రూ. 10,21,858 కోట్లు

? %CD% నిష్పత్తి 100 శాతం పైన కొనసాగుతుంది మరియు త్రైమాసికం చివరి నాటికి ఇది 127.21% వద్ద నిర్వహించబడుతుంది.

? మొదటి 2 త్రైమాసికాలలో, బ్యాంకులు ఖరీఫ్ లక్ష్యాలలో 81.57% సాధించడం ద్వారా రూ.44,438 కోట్ల స్వల్పకాలిక ఉత్పత్తి రుణాలను పంపిణీ చేశాయి.

? బ్యాంకులు అగ్రికి ఇన్వెస్ట్‌మెంట్ క్రెడిట్‌గా రూ.82,632 కోట్లు అందించాయి. మిత్రపక్షం, అగ్రి. ఇన్ఫ్రా మరియు అగ్రి. అనుబంధ కార్యకలాపాలు, లక్ష్యాలలో 71.40% సాధించడం.

? ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు ప్రాధాన్యతా రంగం కింద బ్యాంకులు రూ.376 కోట్ల విద్యా రుణాలు మరియు రూ.1851 కోట్ల గృహ రుణాలు పంపిణీ చేశాయి.

? మైక్రో, స్మాల్ %&% మీడియం ఎంటర్‌ప్రైజెస్ (%MSME%) విభాగానికి, బ్యాంకులు రూ.79,659 కోట్లను పంపిణీ చేశాయి, లక్ష్యాలలో 61.45% సాధించాయి.

? ప్రధాన మంత్రి ముద్రా యోజన పథకం కింద, వార్షిక లక్ష్యాలలో 41.16% సాధించడం ద్వారా బ్యాంకులు రూ.5328 కోట్లను మంజూరు చేశాయి.

? బ్యాంకులు కలిసి రూ. ప్రాధాన్యతా రంగం కింద వివిధ వర్గాల రుణగ్రహీతలకు రూ. 1,66,687 కోట్లు, లక్ష్యాలలో 63.58% విజయాన్ని నమోదు చేసింది.

ఫైనాన్షియల్ ఇంక్లూజన్ ముందుబీ

ఎ) ఆర్థిక సేవల విభాగం అందించిన సమాచారం ప్రకారం, రాష్ట్రంలో బ్యాంక్ లేని గ్రామీణ కేంద్రాలు లేవు.

బి) రాష్ట్రంలోని బ్యాంకులు తమ పుస్తకాల్లో 121.52 లక్షల %PMJDY% ఖాతాలను కలిగి ఉన్నాయి మరియు 98.76 లక్షలు అంటే, %PMJDY ఖాతాల్లో 81.27% ఆధార్‌తో సీడ్ చేయబడ్డాయి. రూపే కార్డులు 87.86 లక్షలు అంటే 72.30% %PMJDY% ఖాతాలకు జారీ చేయబడ్డాయి.

c) సామాజిక భద్రతా పథకాల విషయానికొస్తే, బ్యాంకులు ప్రధాన్ మంత్రి సురక్ష భీమా యోజన (%PMSBY%) కింద 174.71 లక్షల మంది కస్టమర్‌లను మరియు ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (%PMJJBY%) కింద 78.61 లక్షల మంది కస్టమర్‌లను కవర్ చేశాయి. అటల్ పెన్షన్ యోజన పథకం కోసం 20.55 లక్షల మంది వినియోగదారులు సబ్‌స్క్రయిబ్ చేసుకున్నారు.

డి) %PM% స్వానిధి ట్రాంచ్ 1 కింద, బ్యాంకులు 4,25,567 దరఖాస్తులను మంజూరు చేశాయి మరియు 4,22,603 ??వీధి వ్యాపారులకు రుణాలు పంపిణీ చేశాయి. 2వ విడత కింద బ్యాంకులు 2,16,402 దరఖాస్తులను మంజూరు చేసి 2,10,890 మంది వీధి వ్యాపారులకు రుణాలు మంజూరు చేశాయి. 3వ విడత కింద బ్యాంకులు 67,081 దరఖాస్తులను మంజూరు చేయగా 60,486 పంపిణీ చేశాయి.

? అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ కింద, ఇప్పటివరకు రూ.3200 కోట్ల సంచిత లక్ష్యానికి సంబంధించి బ్యాంకులు రూ.2864 కోట్లు మంజూరు చేశాయి.

ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, వ్యవసాయం మరియు అనుబంధ కార్యకలాపాల కింద 2024-25 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడంపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిపై దృష్టి సారించడంలో బ్యాంకుల మద్దతును ఆయన కోరారు. రైతు సముదాయానికి సకాలంలో రుణ వితరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన బ్యాంకులకు విజ్ఞప్తి చేశారు.గౌరవ ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు, వివిధ లక్ష్యాలను సాధించడంలో బ్యాంకుల ప్రయత్నాలను ప్రశంసిస్తూ, వ్యవసాయం, బలహీన వర్గాలు మరియు స్వయం సహాయక సంఘాలకు రుణ వితరణపై మరింత దృష్టి సారించాలని బ్యాంకులను కోరారు. ఇంకా, మరిన్ని మైక్రో ఎంటర్‌ప్రైజెస్ క్రెడిట్ లింక్ చేయబడాలని, ఇది దృష్టాంతంలో గణనీయమైన మార్పును తీసుకువస్తుందని ఆయన తెలియజేశారు. ప్రాధాన్యతా రంగ రుణాల దృక్కోణంలో, బలహీన వర్గాలకు వ్యవసాయం, గృహనిర్మాణం మరియు విద్యా రుణాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రాధాన్యతా రంగ రుణాలలో బ్యాంకులు మరింత బహిర్గతం చేయాలని ఆయన సూచించారు. రాష్ట్ర సామాజిక అభివృద్ధిలో భాగస్వామ్యంలో రాష్ట్ర ప్రభుత్వం నుండి అవసరమైన అన్ని సహాయ సహకారాలు బ్యాంకులకు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. సోలార్ ఎనర్జీ ప్లాంట్‌లతో సహా సంభావ్య ఆదాయాన్ని సృష్టించే కార్యకలాపాలకు క్రెడిట్‌ను విస్తరించడం ద్వారా ఎస్‌హెచ్‌జి మహిళల సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం యొక్క మరొక ప్రధాన పథకం "ఇందిరా మహిళా శక్తి స్కీమ్"కి అవసరమైన అన్ని సహాయాన్ని అందించాలని ఆయన అన్ని బ్యాంకులకు విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా స్పెషల్ చీఫ్ సెక్రటరీ (ఆర్థిక శాఖ) శ్రీ కె రామకృష్ణారావు, %IAS% మాట్లాడుతూ, రాష్ట్రంలో 127% కంటే ఎక్కువ %CD% రేషియో ఉండటం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. దేశంలోని వివిధ రాష్ట్రాలతో పోలిస్తే రాష్ట్రంలో రైతుల తలసరి ఆదాయం తక్కువగా ఉందని ఆందోళన వ్యక్తం చేసిన ఆయన, రైతుల ఆదాయాన్ని పెంపొందించేందుకు సృజనాత్మకంగా వ్యూహరచన చేయాలని బ్యాంకులకు విజ్ఞప్తి చేశారు. ఈ దిశలో, బ్యాంకులు తమ ఆదాయ స్థాయిలకు అనుబంధంగా ఆయిల్ పామ్, హార్టికల్చర్, డైరీ మొదలైన అనుబంధ కార్యకలాపాలకు ఆర్థిక సహాయం చేయడంపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. ఇంకా, రాష్ట్రంలో పెరుగుతున్న సైబర్ నేరాల దృష్ట్యా సాధారణ ప్రజలకు మరింత అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. చివరగా, ఉపాధి కల్పనను సమర్థవంతంగా సృష్టించడం కోసం గ్రామీణ యువతకు నైపుణ్యాభివృద్ధిపై ఎక్కువ దృష్టి పెట్టాలని బ్యాంకులను ఆయన ఆకట్టుకున్నారు.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్డీ శ్రీ కమల్ ప్రసాద్ పట్నాయక్, నాబార్డ్ సీజీఎం శ్రీ ఉదయ్ భాస్కర్ కూడా ఈ సందర్భంగా మాట్లాడారు.శ్రీ ప్రకాష్ చంద్ర బారోర్, %GM, SBI &% కన్వీనర్, %బాదీజ%, తెలంగాణ వారి ధన్యవాదాలతో సమావేశం ముగిసింది.

# జగిత్యాల లో జరిగే మున్సిపల్ కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్

# కార్మికుల జిల్లా మహాసభను జయప్రదం చేయండి

**జగిత్యాల:** మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 27న జగిత్యాలలో జరిగే మహాసభలు జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. ఉస్మాన్ కోరారు.. కోరుట్ల పట్టణంలోని పురపాలక సంఘం లోని పారిశుద్ధ కార్మికులతో సమావేశం నిర్వహించారు . ఈ సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ప్రధానంగా కనీస వేతనం 26 వేల రూపాయలు పెంచాలని, కాంటాక్ట్ కార్మికులందరినీ పర్మిట్ చేయాలని గత కొన్ని ఏళ్లుగా పోరాటాలు చేసిన ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించాయని చెప్పారు . ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికుల పక్షాన ఉండి నిరంతరం పనిచేసే మున్సిపాలిటీ కార్మికులకు ప్రభుత్వ పరంగా వేతనంతో పాటు ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరారు.. ఈ సమస్యల పరిష్కారం కొరకు చర్చించుటకు మున్సిపల్ కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్ రాష్ట్ర మహాసభలు ఈనెల 28న హైదరాబాదులో జరిగే బహిరంగ సభను, అలాగే జగిత్యాల జిల్లా మహాసభ ఈ నెల 27న జరగబోయే సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ మహాసభకు మెట్ పల్లి, కోరుట్ల జగిత్యాల తోపాటు రాయికాల్, ధర్మపురి పట్టణంలోని మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులందరూ పాల్గొని అలాగే వారి యొక్క సభ్యత్వాన్ని పునర్ధించు కోవాలని ఈ మహాసభ పిలుపు నిస్తుందన్నారు.ఆనంతరం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. అధ్యక్షులుగా చిట్యాల నవీన్, ప్రధాన కార్యదర్శిగా రాగుట్ల సాయికుమార్, కోశాధికారిగా ఎర్ర రాజకుమార్,ఉపాధ్యక్షులు, ఉప కార్యదర్శిగా చిట్యాల రాజనర్సయ్య, మోతే చంద్రప్రకాష్, కార్యవర్గ సభ్యులుగా లక్ష్మి ,సుగుణ, భారతి కనుకవ్వ గంగారం, అశోక్, సాయినాథ్, తెడ్డు సాయిలు తదితరులను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా పట్టణ కార్యదర్శి ఎన్.ఎం రాధా,



మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.